وَلَوْ اَنَّنَا نَزَّلْنَآ اِلَيْهِمُ الْمَلٰٓئِكَةَ وَكَلَّمَهُمُ الْمَوْتٰى وَحَشَرْنَا عَلَيْهِمْ كُلَّ شَيْءٍ قُبُلًا مَّا كَانُوْا لِيُؤْمِنُوْٓا اِلَّآ اَنْ يَّشَآءَ اللّٰهُ وَلٰكِنَّ اَكْثَرَهُمْ يَجْهَلُوْنَ ﴿١١١﴾

111. [(*)] మరియు – ఒకవేళ మేము వారి వైపునకు దైవదూతలను దింపినా మరియు మరణించిన వారు వారితో మాట్లాడినా మరియు మేము సమస్త వస్తువులను వారి కళ్లముందు సమీకరించినా [73] – అల్లాహ్ తలవనిదే, వారు విశ్వసించేవారు కారు. ఎందుకంటే, వాస్తవానికి వారిలో అనేకులు అజ్ఞానులు ఉన్నారు.

وَكَذٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ عَدُوًّا شَيٰطِيْنَ الْاِنْسِ وَالْجِنِّ يُوْحِيْ بَعْضُهُمْ اِلٰى بَعْضٍ زُخْرُفَ الْقَوْلِ غُرُوْرًا ۭ وَلَوْ شَآءَ رَبُّكَ مَا فَعَلُوْهُ فَذَرْهُمْ وَمَا يَفْتَرُوْنَ ﴿١١٢﴾

112. మరియు ఈ విధంగా మేము మానవుల నుండి మరియు జిన్నాతుల నుండి, షై'తానులను ప్రతి ప్రవక్తకు శత్రువులుగా చేశాము. వారు ఒకరినొకరు మోసపుచ్చుకోవటానికి ఇంపైన మాటలు చెప్పుకుంటారు. మరియు నీ ప్రభువు తలుచుకుంటే వారలా చేసేవారు కాదు. కావున వారిని వారికల్పనలను వదలిపెట్టు. [74]

وَلِتَصْغٰٓى اِلَيْهِ اَفْـِٕدَةُ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ وَلِيَرْضَوْهُ وَلِيَقْتَرِفُوْا مَا هُمْ مُّقْتَرِفُوْنَ ﴿١١٣﴾

113. మరియు పరలోక జీవితాన్ని విశ్వసించని వారి హృదయాలు ఇలాంటి (మోసం) వైపుకు మొగ్గాలని మరియు వారు దానితో సంతోషపడుతూ ఉండాలని మరియు వారు అర్జించేవి (దుష్టఫలితాలు) అర్జిస్తూ ఉండాలనీను.

اَفَغَيْرَ اللّٰهِ اَبْتَغِيْ حَكَمًا وَّهُوَ الَّذِيْٓ اَنْزَلَ اِلَيْكُمُ الْكِتٰبَ مُفَصَّلًا ۭ وَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَعْلَمُوْنَ اَنَّهٗ مُنَزَّلٌ مِّنْ رَّبِّكَ

114. (వారితో ఇలా అను): "ఏమీ? నేను అల్లాహ్ ను వదలి వేరే న్యాయనిర్ణేతను అన్వేషించాలా? మరియు ఆయనే మీపై స్పష్టమైన గ్రంథాన్ని అవతరింపజేశాడు కదా?" మరియు నిశ్చయంగా, ఇది (ఈ గ్రంథం) నీ ప్రభువు తరపు నుండి సత్యాధారంగా అవతరింపజేయబడిందని,

---

73) చూడండి, 10:96-97.

74) 'తబరీ (ర'హ్మ) వ్రాశారు ఎన్నో 'స'హీ'హ్ 'హదీస్'లు ఉన్నాయని. కొందరు దైవప్రవక్త ('స'అ.స.)ను అడిగారు: "ఏమీ? మానవులలో కూడా షై'తానులు ఉన్నారా?" అతను ('స'అ.స.) జవాబిచ్చారు: "అవును మరియు వారు జిన్నాతులలోని షై'తానుల కంటే ఎక్కువ దుష్టులు." ఇంకా చూడండి, 25:30-31.

بِالْحَقِّ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ﴿114﴾

(పూర్వం) గ్రంథము వొసగబడిన ప్రజలకు బాగా తెలుసు! [75] కావున నీవు సందేహించే వారిలో చేరకు.

وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ صِدْقًا وَّعَدْلًا ۭ لَا مُبَدِّلَ لِكَلِمٰتِهٖ ۚ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿115﴾

115. మరియు సత్యం రీత్యా మరియు న్యాయం రీత్యా నీ ప్రభువు వాక్కు సంపూర్ణమైనది. [76] ఆయన వాక్కులను మార్చే వాడు ఎవ్వడూ లేడు. మరియు ఆయన సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

وَاِنْ تُطِعْ اَكْثَرَ مَنْ فِي الْاَرْضِ يُضِلُّوْكَ عَنْ سَبِيْلِ اللّٰهِ ۭ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ وَاِنْ هُمْ اِلَّا يَخْرُصُوْنَ ﴿116﴾

116. మరియు భూమిలోని అధిక సంఖ్యాకులను నీవు అనుసరిస్తే, వారు నిన్ను అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తారు. వారు కేవలం ఊహలనే అనుసరిస్తున్నారు మరియు వారు కేవలం ఊహాగానాలు మాత్రమే చేస్తున్నారు.[77]

اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ مَنْ يَّضِلُّ عَنْ سَبِيْلِهٖ ۚ وَهُوَ اَعْلَمُ بِالْمُهْتَدِيْنَ ﴿117﴾

117. నిశ్చయంగా, నీ ప్రభువు! ఆయనకు ఎవడు ఆయన మార్గం నుండి వైదొలగి ఉన్నాడో తెలుసు. మరియు ఎవడు సన్మార్గంలో ఉన్నాడనేది కూడా ఆయనకు బాగా తెలుసు.

فَكُلُوْا مِمَّا ذُكِرَ اسْمُ اللّٰهِ عَلَيْهِ اِنْ كُنْتُمْ بِاٰيٰتِهٖ مُؤْمِنِيْنَ ﴿118﴾

118. కావున మీరు ఆయన సూచనలను (ఆయాత్ లను) విశ్వసించే వారే అయితే, అల్లాహ్ పేరు స్మరించబడిన దానినే తినండి.

وَمَا لَكُمْ اَلَّا تَاْكُلُوْا مِمَّا ذُكِرَ اسْمُ اللّٰهِ عَلَيْهِ وَقَدْ فَصَّلَ لَكُمْ

119. మరియు మీకేమయింది? అల్లాహ్ పేరు స్మరించబడిన దానిని మీరెందుకు తినటం లేదు? వాస్తవానికి – ఆయన (అల్లాహ్) మీ కొరకు నిషేధించిన (జంతువుల

---

75) చూడండి, 2:146.

76) *కలిమ:* అంటే వాగ్దానం. అల్లాహ్ (సు.త.) చేసిన వాగ్దానం. "మూసా ('అ.స.) వంటి ఒక ప్రవక్తను అల్లాహుతా'ఆలా 'అరబ్బులలో నుండి లేపుతాడు." అని, చూడండి, 2:42.

77) అధిక సంఖ్యాకులు అనుసరించే మార్గం సరైన మార్గం కాకపోవచ్చు! దీనికి ఈ 'హదీస్' ఒక నిదర్శనం. దైవప్రవక్త('స'అ.స.) ప్రవచనం: "నా అనుచరులు 73శాఖలలో విభజించబడతారు. వారిలో కేవలం ఒక శాఖవారు మాత్రమే స్వర్గానికి పోతారు, మిగిలిన వారంతా నరకానికి పోతారు. స్వర్గానికి పోయేవారి గుర్తు ఏమిటంటే వారు నేనూ మరియు నా అనుచరులు అనుసరించిన మార్గాన్నే అనుసరిస్తారు." (సునన్ అబూ -దావూద్, 'హదీస్' 4596, తిర్మిజీ').

مَّا حَرَّمَ عَلَيْكُمْ اِلَّا مَا اضْطُرِرْتُمْ اِلَيْهِ ؕ وَاِنَّ كَثِيْرًا لَّيُضِلُّوْنَ بِاَهْوَآئِهِمْ بِغَيْرِ عِلْمٍ ؕ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِالْمُعْتَدِيْنَ ﴿119﴾

వివరాలను స్పష్టపరిచాడు). గత్యంతరం లేని సంకట పరిస్థితులలో అవి కూడా మీ కొసం ధర్మసమ్మతమవుతాయి. మరియు నిశ్చయంగా, చాలా మంది అజ్ఞానంతో (ఇతరులను) తమ కోరికలకు అనుగుణంగా మార్గభ్రష్టత్వానికి గురిచేస్తున్నారు. నిశ్చయంగా, నీ ప్రభువునకు, హద్దులు మీరి ప్రవర్తించే వారి గురించి బాగా తెలుసు.

وَذَرُوْا ظَاهِرَ الْاِثْمِ وَبَاطِنَهٗ ؕ اِنَّ الَّذِيْنَ يَكْسِبُوْنَ الْاِثْمَ سَيُجْزَوْنَ بِمَا كَانُوْا يَقْتَرِفُوْنَ ﴿120﴾

120. మరియు పాపాన్ని – బహిరంగంగా గానీ, రహస్యంగా గానీ – చేయటాన్ని మానుకోండి. నిశ్చయంగా పాపం చేసే వారు తాము చేసిన దుష్కృత్యాలకు తగిన ప్రతిఫలం పొందగలరు.

وَلَا تَاْكُلُوْا مِمَّا لَمْ يُذْكَرِ اسْمُ اللّٰهِ عَلَيْهِ وَاِنَّهٗ لَفِسْقٌ ؕ وَاِنَّ الشَّيٰطِيْنَ لَيُوْحُوْنَ اِلٰۤى اَوْلِيٰٓـئِهِمْ لِيُجَادِلُوْكُمْ ۚ وَاِنْ اَطَعْتُمُوْهُمْ اِنَّكُمْ لَمُشْرِكُوْنَ ﴿121﴾

121. మరియు అల్లాహ్ పేరు స్మరించబడని దానిని తినకండి. మరియు అది (తినటం) నిశ్చయంగా, పాపం. మరియు నిశ్చయంగా, మీతో వాదులాడటానికి షై'తానులు తమ మిత్రులను (అవ్‌లియా'లను) ప్రేరేపింప జేస్తారు. [78] ఒకవేళ మీరు వారిని అనుసరిస్తే! నిశ్చయంగా, మీరు కూడా అల్లాహ్‌కు సాటి (భాగస్వాములు) కల్పించిన వారవుతారు.

اَوَمَنْ كَانَ مَيْتًا فَاَحْيَيْنٰهُ وَجَعَلْنَا لَهٗ نُوْرًا يَّمْشِيْ بِهٖ فِي النَّاسِ كَمَنْ مَّثَلُهٗ فِي الظُّلُمٰتِ لَيْسَ بِخَارِجٍ مِّنْهَا ؕ كَذٰلِكَ زُيِّنَ لِلْكٰفِرِيْنَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿122﴾

122. మరియు ఏమీ? ఒక మృతునిని (అవిశ్వాసిని), మేము సజీవునిగా (విశ్వాసిగా) చేసి జ్యోతిని ప్రసాదించగా! దానితో ప్రజల మధ్య సంచరిస్తున్నాడు. అతడు మరియు అంధకారంలో (అవిశ్వాసంలో) చిక్కుకొని వాటి నుండి బయటకు రాజాలని వాడూ ఇద్దరూ సమానులా? [79] ఇదే విధంగా సత్య-తిరస్కారులకు, వారు చేస్తున్న కర్మలు, మనోహరమైనవిగా చేయబడ్డాయి.

---

78) చూడండి, 2:14 మరియు 14:22.

79) ఈ ఆయత్‌లో అల్లాహ్ (సు.త.) సత్య-తిరస్కారులను మృతులతో మరియు విశ్వాసులను సజీవులతో పోల్చాడు. చూడండి, 2:257, 11:24 మరియు 35:19-22.

وَكَذٰلِكَ جَعَلْنَا فِيْ كُلِّ قَرْيَةٍ اَكٰبِرَ مُجْرِمِيْهَا لِيَمْكُرُوْا فِيْهَا ۗ وَمَا يَمْكُرُوْنَ اِلَّا بِاَنْفُسِهِمْ وَمَا يَشْعُرُوْنَ ﴿123﴾

123. మరియు ఇదే విధంగా మేము ప్రతీ నగరంలో, దానిలోని పెద్ద వారిని, అందులో కుట్రలు పన్నటం కొరకు అపరాధాలను ఒడిగట్టేవారిగా చేశాము. [80] మరియు వారు చేసే కుట్రలు కేవలం వారికే ప్రతికూల మైనవి, కాని వారది గ్రహించడం లేదు. [81]

وَاِذَا جَآءَتْهُمْ اٰيَةٌ قَالُوْا لَنْ نُّؤْمِنَ حَتّٰى نُؤْتٰى مِثْلَ مَآ اُوْتِيَ رُسُلُ اللّٰهِ ۘ اَللّٰهُ اَعْلَمُ حَيْثُ يَجْعَلُ رِسَالَتَهٗ ۗ سَيُصِيْبُ الَّذِيْنَ اَجْرَمُوْا صَغَارٌ عِنْدَ اللّٰهِ وَعَذَابٌ شَدِيْدٌۢ بِمَا كَانُوْا يَمْكُرُوْنَ ﴿124﴾

124. మరియు వారి వద్దకు ఏదైనా సూచన వచ్చినప్పుడు వారు: "అల్లాహ్ యొక్క సందేశహరులకు ఇవ్వబడినట్లు, మాకు కూడా (దివ్య జ్ఞానం) [82] ఇవ్వబడనంత వరకు మేము విశ్వసించము." అని అంటారు. తన సందేశాన్ని ఎవరిపై అవతరింపజేయాలో అల్లాహ్‌కు బాగా తెలుసు. త్వరలోనే అపరాధులు అల్లాహ్ దగ్గర అవమానించ బడగలరు. మరియు వారి కుట్రల ఫలితంగా వారికి తీవ్రమైన శిక్ష ఉంటుంది.

فَمَنْ يُّرِدِ اللّٰهُ اَنْ يَّهْدِيَهٗ يَشْرَحْ صَدْرَهٗ لِلْاِسْلَامِ ۚ وَمَنْ يُّرِدْ اَنْ يُّضِلَّهٗ يَجْعَلْ صَدْرَهٗ ضَيِّقًا حَرَجًا كَاَنَّمَا يَصَّعَّدُ فِي السَّمَآءِ ۗ كَذٰلِكَ يَجْعَلُ اللّٰهُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ ﴿125﴾

125. కావున అల్లాహ్ సన్మార్గం చూప దలచిన వ్యక్తి హృదయాన్ని ఇస్లాం కొరకు తెరుస్తాడు. మరియు ఎవరిని ఆయన మార్గభ్రష్టత్వంలో వదలగోరుతాడో అతని హృదయాన్ని (ఇస్లాం కొరకు) – ఆకాశంపైకి ఎక్కేవానివలే – బిగుతుగా కుదింపజేస్తాడు. ఈ విధంగా అల్లాహ్! విశ్వసించని వారిపై మాలిన్యాన్ని రుద్దుతాడు.

وَهٰذَا صِرَاطُ رَبِّكَ مُسْتَقِيْمًا ۗ قَدْ فَصَّلْنَا الْاٰيٰتِ لِقَوْمٍ يَّذَّكَّرُوْنَ ﴿126﴾

126. మరియు ఇది నీ ప్రభువు యొక్క రుజుమార్గం. వాస్తవానికి హితోపదేశం స్వీకరించే వారికి, మేము ఈ సూచనలను వివరించాము. **(1/8)**

لَهُمْ دَارُ السَّلٰمِ عِنْدَ رَبِّهِمْ وَهُوَ وَلِيُّهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿127﴾

127. * వారి కొరకు వారి ప్రభువు వద్ద శాంతినిలయం (స్వర్గం) ఉంది. మరియు వారు చేస్తున్న కర్మల వలన ఆయన వారికి సంరక్షకునిగా ఉంటాడు.

---

80) చూడండి, 34:31-33, 43:23 మరియు 71:22.
81) చూడండి, 16:25 మరియు 29:13.
82) అంటే ప్రవక్తృత్వం మరియు దివ్యజ్ఞానం (వహీ) అవతరింపజేయబడటం.

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيْعًا ۚ يٰمَعْشَرَ الْجِنِّ قَدِ اسْتَكْثَرْتُمْ مِّنَ الْاِنْسِ وَقَالَ اَوْلِيٰٓـُٔهُمْ مِّنَ الْاِنْسِ رَبَّنَا اسْتَمْتَعَ بَعْضُنَا بِبَعْضٍ وَّبَلَغْنَآ اَجَلَنَا الَّذِيْٓ اَجَّلْتَ لَنَا ؕ قَالَ النَّارُ مَثْوٰىكُمْ خٰلِدِيْنَ فِيْهَآ اِلَّا مَا شَآءَ اللّٰهُ ؕ اِنَّ رَبَّكَ حَكِيْمٌ عَلِيْمٌ ﴿128﴾

128. మరియు ఆయన వారందరినీ జమ చేసిన రోజు వారితో ఇలా అంటాడు: "ఓ జిన్నాతుల వంశీయులారా! వాస్తవంగా మీరు మానవులలో నుండి చాలా మందిని వలలో వేసుకున్నారు." [83] అప్పుడు మానవులలోని వారి స్నేహితులు (*అవ్ లియా*) అంటారు: "ఓ మా ప్రభూ! మేము పరస్పరం బాగా సుఖసంతోషాలు పొందాము. మరియు నీవు మా కొరకు నియమించిన గడువుకు మేమిప్పుడు చేరుకున్నాము." అప్పుడు ఆయన వారితో అంటాడు: "మీ నివాసం నరకాగ్నియే – అల్లాహ్ కోరితే తప్ప – మీరందులో శాశ్వతంగా ఉంటారు! [84] నిశ్చయంగా, నీ ప్రభువు మహా వివేకవంతుడు, సర్వజ్ఞుడు."

وَكَذٰلِكَ نُوَلِّيْ بَعْضَ الظّٰلِمِيْنَ بَعْضًا ۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿129﴾

129. ఈ విధంగా కొందరు దుర్మార్గులను – మేము, వారు చేసుకున్న కర్మల ఫలితంగా – మరికొందరికి సన్నిహితులుగా చేస్తాము.

يٰمَعْشَرَ الْجِنِّ وَالْاِنْسِ اَلَمْ يَاْتِكُمْ رُسُلٌ مِّنْكُمْ يَقُصُّوْنَ عَلَيْكُمْ اٰيٰتِيْ وَيُنْذِرُوْنَكُمْ لِقَآءَ يَوْمِكُمْ هٰذَا ؕ قَالُوْا شَهِدْنَا عَلٰٓى اَنْفُسِنَا وَغَرَّتْهُمُ الْحَيٰوةُ الدُّنْيَا وَشَهِدُوْا عَلٰٓى اَنْفُسِهِمْ اَنَّهُمْ كَانُوْا كٰفِرِيْنَ ﴿130﴾

130. "ఓ *జిన్నాతుల* మరియు మానవుల వంశీయులారా! ఏమి? నా సూచనలను మీకు వినిపించి, మీరు (నన్ను) కలుసుకునే ఈ దినమును గురించి హెచ్చరించే ప్రవక్తలు మీలో నుంచే మీ వద్దకు రాలేదా?" (అని అల్లాహ్ వారిని అడుగుతాడు). దానికి వారు: "(వచ్చారని!) మాకు వ్యతిరేకంగా స్వయంగా మేమే సాక్షులం," అని జవాబిస్తారు. మరియు వారిని ఈ ప్రాపంచిక జీవితం మోసపుచ్చింది. మరియు వారు వాస్తవానికి సత్య తిరస్కారులుగా ఉండేవారని స్వయంగా తమకు వ్యతిరేకంగా తామే సాక్ష్యమిస్తారు.

ذٰلِكَ اَنْ لَّمْ يَكُنْ رَّبُّكَ مُهْلِكَ الْقُرٰى بِظُلْمٍ وَّاَهْلُهَا غٰفِلُوْنَ ﴿131﴾

131. ఇదంతా ఎందుకంటే! నీ ప్రభువు తిరస్కారము వలన నగరాలను – వాటిలోని

83) చూడండి, 36:60-62.
84) చూడండి, 40:12.

ప్రజలు సత్యాన్ని ఎరుగకుండా ఉన్నప్పుడు – అన్యాయంగా నాశనం చేయడు. [85]

وَلِكُلٍّ دَرَجٰتٌ مِّمَّا عَمِلُوْا ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا يَعْمَلُوْنَ ﴿132﴾

132. మరియు ప్రతి ఒక్కరికీ వారి కర్మల ప్రకారం స్థానాలు ఉంటాయి. మరియు నీ ప్రభువు వారి కర్మల పట్ల నిర్లక్ష్యంగా లేడు.

وَرَبُّكَ الْغَنِيُّ ذُو الرَّحْمَةِ ؕ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ وَيَسْتَخْلِفْ مِنْۢ بَعْدِكُمْ مَّا يَشَآءُ كَمَآ اَنْشَاَكُمْ مِّنْ ذُرِّيَّةِ قَوْمٍ اٰخَرِيْنَ ﴿133﴾

133. మరియు నీ ప్రభువు ఏ అక్కరా లేనివాడు. [86] కరుణించే స్వభావం గలవాడు. ఆయనే గనక తలచుకుంటే, మిమ్మల్ని తుదముట్టిస్తాడు - మరియు మిమ్మల్ని వేరే వంశం నుండి పుట్టించినట్లే - మీ స్థానంలో తాను కోరిన వారిని తీసుకువస్తాడు. [87]

اِنَّ مَا تُوْعَدُوْنَ لَاٰتٍ ۙ وَّمَآ اَنْتُمْ بِمُعْجِزِيْنَ ﴿134﴾

134. మీకు వాగ్దానం చేయబడుతున్నది తప్పక వచ్చి తీరుతుంది. మీరు (అల్లాహ్ శిక్ష) నుండి తప్పించుకోలేరు.

قُلْ يٰقَوْمِ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ اِنِّيْ عَامِلٌ ۚ فَسَوْفَ تَعْلَمُوْنَ ۙ مَنْ تَكُوْنُ لَهٗ عَاقِبَةُ الدَّارِ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ ﴿135﴾

135. ఇలా అను: "ఓ నా జాతి (విశ్వసించని) ప్రజలారా! మీరు (సరి అనుకున్నది) మీ స్థానంలో ఉండి అమలు చేయండి. నిశ్చయంగా, నేను అమలు చేస్తాను.[88] మేలైన పరిణామం ఎవరికి చెందుతుందో మీరు త్వరలోనే తెలుసుకుంటారు. నిశ్చయంగా, అన్యాయానికి పాల్పడే వారు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు."

وَجَعَلُوْا لِلّٰهِ مِمَّا ذَرَاَ مِنَ الْحَرْثِ وَالْاَنْعَامِ نَصِيْبًا فَقَالُوْا هٰذَا لِلّٰهِ بِزَعْمِهِمْ وَهٰذَا لِشُرَكَآئِنَا ۚ فَمَا كَانَ لِشُرَكَآئِهِمْ فَلَا يَصِلُ اِلَى اللّٰهِ ۚ وَمَا

136. మరియు ఆయన (అల్లాహ్) పుట్టించిన పంటల నుండి మరియు పశువుల నుండి, వారు అల్లాహ్ కొరకు కొంత భాగాన్ని నియమించి: "ఇది అల్లాహ్ కొరకు మరియు ఇది మా దేవతల కొరకు (అల్లాహ్ కు సాటి కల్పించిన వారి కొరకు)." అని తమ ఊహలో చెబుతారు (నిర్ణయిస్తారు). వారి దేవతలకు

---

85) చూడండి, 16:26, 17:15, 35:24 మరియు 67:8-9.

86) **అల్-'గనియ్యు (88): *The Self-Sufficient,* స్వయం సమృద్ధుడు,** సర్వ సంపన్నుడు, Free of want, నిరపేక్షాపరుడు, ఏ అక్కరా లేనివాడు. చూడండి, 2:263.

87) చూడండి, 4:133, 14:19-20, 35:15-17 మరియు 47:38.

88) చూడండి, 11:121-122.

كَانَ لِلّٰهِ فَهُوَ يَصِلُ اِلٰى شُرَكَآئِهِمْ ؕ سَآءَ مَا يَحْكُمُوْنَ ﴿136﴾

నిర్ధారించిన భాగం అల్లాహ్‌కు చేరదు. మరియు అల్లాహ్ కు నిర్ధారించిన భాగం వారి దేవతలకు చేరుతుంది. ఎలాంటి చెడు నిర్ణయాలు చేస్తున్నారు వారు! [89]

وَكَذٰلِكَ زَيَّنَ لِكَثِيْرٍ مِّنَ الْمُشْرِكِيْنَ قَتْلَ اَوْلَادِهِمْ شُرَكَآؤُهُمْ لِيُرْدُوْهُمْ وَلِيَلْبِسُوْا عَلَيْهِمْ دِيْنَهُمْ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ مَا فَعَلُوْهُ فَذَرْهُمْ وَمَا يَفْتَرُوْنَ ﴿137﴾

137. మరియు ఇదే విధంగా చాలా మంది బహుదైవారాధకులకు (ముష్రికీన్ లకు) తమ సంతానహత్యను – వారు (అల్లాహ్‌కు సాటి కల్పించిన) భాగస్వాములు – సరైనవిగా కనిపించేటట్లు చేశారు. ఇది వారిని నాశనానికి గురిచేయటానికి మరియు వారి ధర్మం వారికి సంశయాస్పద మైనదిగా చేయటానికీ! అల్లాహ్ కోరితే వారు అలా చేసి ఉండే వారు కాదు. కావున నీవు వారిని వారి కల్పనలోనే వదలిపెట్టు. [90]

وَقَالُوْا هٰذِهٖۤ اَنْعَامٌ وَّحَرْثٌ حِجْرٌ ۖۗ لَّا يَطْعَمُهَاۤ اِلَّا مَنْ نَّشَآءُ بِزَعْمِهِمْ وَاَنْعَامٌ حُرِّمَتْ ظُهُوْرُهَا وَاَنْعَامٌ لَّا يَذْكُرُوْنَ اسْمَ اللّٰهِ عَلَيْهَا

138. మరియు: "ఈ పశువులు మరియు ఈ పంటలు నిషిద్ధం చేయబడ్డాయి. మేము కోరిన వారు తప్ప ఇతరులు వీటిని తినరాదు." అని వారు తమంతట తాము కల్పించుకొని అంటున్నారు. కొన్ని జంతువుల వీపులపై బరువు వేయటాన్ని (స్వారీ చేయటాన్ని) నిషేధిస్తారు. మరికొన్ని

---

89) ముష్రిక్ ఖురైషులు తమ సేద్యపు పంటలలో మరియు ఇతర ఆదాయాలలో కొంతభాగం అల్లాహ్ (సు.త.) పేర, మరికొంత తమ కల్పిత దైవాల పేర నిర్ణయించేవారు. అల్లాహుత'ఆలా పేర ఉన్న దానిని తమ దగ్గరి బంధువులపై, పేద వారిపై మరియు అతిథులపై ఖర్చుచేసేవారు. కల్పిత దైవాల పేర ఉన్న దానిని, వారి పూజారుల మీద. కల్పిత దైవాల పేర ఉన్న దానిలో పంట సరిగ్గా పండకుంటే అల్లాహ్ (సు.త.) పేర ఉన్నదాని నుండి తీసుకొని పూజారులకు ఇచ్చే వారు, కాని అల్లాహుత'ఆలా పేర ఉన్న దానిలో తగ్గింపు అయితే, 'అల్లాహ్ (సు.త.) స్వయం సమృద్ధుడు, ఏమీ అక్కరలేనివాడు,' అని అనేవారు. అంటే తమ దగ్గరి బంధువులకు, పేదవారికి మరియు అతిథులకు ఇచ్చేవారు కాదు.

90) అల్లాహ్ (సు.త.) కోరితే, తాను కోరినట్లు చేయటానికి వారికి మార్గం చూపేవాడు. కాని అల్లాహుత'ఆలా వారికి తెలివినిచ్చి, మంచి-చెడుల విచక్షణా శక్తినిచ్చి, వారికి తాము కోరిన మార్గాన్ని ఎన్నుకోవటానికి స్వాతంత్ర్యం ఇచ్చి, వారి కర్మల ప్రకారం వారి కొరకు స్వర్గ-నరకాలను, ఏర్పాటుచేశాడు మరియు తన ప్రవక్తల మరియు దివ్యగ్రంథాల ద్వారా, ఈ విషయం మానవులకు విశదం కూడా చేశాడు.

افْتِرَآءً عَلَيْهِ ؕ سَيَجْزِيْهِمْ بِمَا كَانُوْا يَفْتَرُوْنَ ﴿138﴾

జంతువులను (వధించేటప్పుడు) వాటి మీద అల్లాహ్ పేరు ఉచ్చరించరు.[91] ఇవన్నీ వారు ఆయనపై కల్పించిన (అబద్ధాలు) మాత్రమే. ఆయన త్వరలోనే వారికి, వారి (అసత్య) కల్పన లకు తగిన ప్రతిఫలం ఇవ్వగలడు.

وَقَالُوْا مَا فِيْ بُطُوْنِ هٰذِهِ الْاَنْعَامِ خَالِصَةٌ لِّذُكُوْرِنَا وَمُحَرَّمٌ عَلٰۤى اَزْوَاجِنَا ۚ وَاِنْ يَّكُنْ مَّيْتَةً فَهُمْ فِيْهِ شُرَكَآءُ ؕ سَيَجْزِيْهِمْ وَصْفَهُمْ ؕ اِنَّهٗ حَكِيْمٌ عَلِيْمٌ ﴿139﴾

139. ఇంకా వారు ఇలా అన్నారు: "ఈ పశువుల గర్భాలలో ఉన్నది కేవలం మా పురుషు కే ప్రత్యేకించబడింది మరియు ఇది మా స్త్రీలకు నిషేధించబడింది. కాని ఒకవేళ అది మరణించినది అయితే, వారు (స్త్రీలు) దానిలో భాగస్థులు." ఆయన వారి ఈ ఆరోపణలకు త్వరలోనే వారిని శిక్షిస్తాడు. నిశ్చయంగా, ఆయన మహా వివేచనాపరుడు, సర్వజ్ఞుడు.

قَدْ خَسِرَ الَّذِيْنَ قَتَلُوْۤا اَوْلَادَهُمْ سَفَهًا بِغَيْرِ عِلْمٍ وَّحَرَّمُوْا مَا رَزَقَهُمُ اللّٰهُ افْتِرَآءً عَلَى اللّٰهِ ؕ قَدْ ضَلُّوْا وَمَا كَانُوْا مُهْتَدِيْنَ ﴿140﴾

140. మూర్ఖత్వం మరియు అజ్ఞానం వల్ల తమ సంతానాన్ని హత్యచేసే వారునూ మరియు అల్లాహ్‌పై అసత్యాలు కల్పిస్తూ, తమకు అల్లాహ్ ఇచ్చిన జీవనోపాధిని నిషేధించుకున్నవారునూ, వాస్తవంగా నష్టానికి గురిఅయిన వారే! నిశ్చయంగా, వారు మార్గం తప్పారు. వారెన్నటికీ మార్గదర్శకత్వం పొందేవారు కారు. **(1/4)**

وَهُوَ الَّذِيْۤ اَنْشَاَ جَنّٰتٍ مَّعْرُوْشٰتٍ وَّغَيْرَ مَعْرُوْشٰتٍ وَّالنَّخْلَ وَالزَّرْعَ مُخْتَلِفًا اُكُلُهٗ وَالزَّيْتُوْنَ وَالرُّمَّانَ

141. * మరియు ఆయనే పందిళ్ళ మీద ప్రాకే (ఎక్కించబడే) తీగలు మరియు పందిళ్ళ మీద ప్రాకని (ఎక్కించబడని) చెట్ల తోటలు, ఖర్జూరపు చెట్లు మరియు వివిధ రకాల, రుచులుగల చెట్లను, పంటపొలాలను

---

91) చూడండి, 5:103. దీని అర్థమేమిటంటే ముష్రిక్'అరబ్బులు అల్లాహ్ (సు.త.)ను ఏకైక అత్యున్నత దైవంగా విశ్వసించి, కొన్ని పశువులను వధించేటప్పుడు అల్లాహుత'ఆలా పేరు తీసుకునేవారు. కాని తాము కల్పించిన దైవాలకు బలి ఇచ్చేటప్పుడు, ఆ దైవాల పేర్లే తీసుకునేవారు. ఇదే విధంగా ఈ నాటి హిందువులు (ముష్రికులు), కూడా పరమేశ్వరుణ్ణి ఏకైక అత్యున్నత దైవంగా విశ్వసిస్తున్నారు. కాని అల్లాహ్ (సు.త.)కు భాగస్వాములను, ప్రతి కార్యనిర్వాహణకు ఒక దైవాన్ని కల్పించుకున్నారు. అల్లాహుత'ఆలా అన్నాడు: **''నేను ప్రతి పాపాన్ని – నేను తలచుకుంటే – క్షమిస్తాను! ఒక్క షిర్క్ తప్ప.''**

مُتَشَابِهًا وَّغَيْرَ مُتَشَابِهٍ ؕ كُلُوْا مِنْ ثَمَرِهٖۤ اِذَاۤ اَثْمَرَ وَاٰتُوْا حَقَّهٗ يَوْمَ حَصَادِهٖ ۖ وَلَا تُسْرِفُوْا ؕ اِنَّهٗ لَا يُحِبُّ الْمُسْرِفِيْنَ ﴿141﴾

మరియు 'ఖైతూన్ (ఆలివు), దానిమ్మ చెట్లను పుట్టించాడు. అవి ఒక దానితో ఒకటి పోలి ఉన్నా వాటి రుచులు ఒక దానితో ఒకటి పోలిఉండవు. [92] వాటికి ఫలాలు వచ్చినపుడు వాటి ఫలాలను తినండి. కాని వాటి కోత దినమున (ఫలకాలంలో) వాటి హక్కు ('జకాత్) చెల్లించండి. [93] మరియు వృథాగా ఖర్చు చేయకండి. నిశ్చయంగా, ఆయన వృథా ఖర్చుచేసే వారంటే ఇష్టపడడు.

وَمِنَ الْاَنْعَامِ حَمُوْلَةً وَّفَرْشًا ؕ كُلُوْا مِمَّا رَزَقَكُمُ اللّٰهُ وَلَا تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ؕ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ﴿142﴾

142. మరియు పశువులలో కొన్ని బరువు మోయటానికి, మరికొన్ని చిన్నవి (భారం మోయలేనివి) ఉన్నాయి. అల్లాహ్ మీకు ఆహారముగా ప్రసాదించిన వాటిని తినండి. మరియు షై'తాన్ అడుగు జాడలలో నడవకండి. నిశ్చయంగా, వాడు మీకు బహిరంగ శత్రువు!

ثَمٰنِيَةَ اَزْوَاجٍ ۚ مِنَ الضَّاْنِ اثْنَيْنِ وَمِنَ الْمَعْزِ اثْنَيْنِ ؕ قُلْ ءٰٓالذَّكَرَيْنِ حَرَّمَ اَمِ الْاُنْثَيَيْنِ اَمَّا اشْتَمَلَتْ عَلَيْهِ اَرْحَامُ الْاُنْثَيَيْنِ ؕ نَبِّـُٔوْنِيْ بِعِلْمٍ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿143﴾

143. (ఆడ-మగ కలిసి) ఎనిమిది రకాలు (జతలు). [94] అందులో గొర్రెలలో నుండి రెండు (ఆడ-మగ) మరియు మేకలలో నుండి రెండు (ఆడ-మగ). వారిని అడుగు: "ఏమి? ఆయన నిషేధించింది, రెండు మగ జంతువులనా? లేక రెండు ఆడ జంతువులనా? లేక ఆ రెండు ఆడ జంతువుల గర్భాలలో ఉన్న వాటినా? [95] మీరు సత్యవంతులే అయితే, నాకు సరైన జ్ఞానంతో తెలుపండి."

---

92) చూడండి, 6:99 వ్యాఖ్యానం-58.

93) ఈ 'జకాత్ ధర్మవేత్తల ప్రకారం 1/10. ఒకవేళ నీటిని కుంటల నుండి లేక నదుల నుండి తీసుకుంటే! కాని ఒకవేళ బావి నీరు లేక బోర్‌వెల్ నీరు తీసుకుంటే 1/20 వంతు.

94) అరబ్బీ బాషలో ఒకే రకమైన ఆడ-మగలను కలిపి జత ('జౌజ్), అంటారు. ఆ రెండింటి లోని, ప్రతిఒక్క దానిని కూడా 'జౌజ్, అని అంటారు. అంటే జతలో నుండి ఒకటి. ఎందుకంటే, ఒకటి మరొక దాని జతకారి. ఇక్కడ ఆ జతలో ప్రతిఒక్కటి అనే అర్థంలో ఉపయోగించబడింది.

95) ముష్రికులు కొన్ని పశువులను తమంతట తామే నిషిద్ధం ('హరాం) చేసుకొని ఉన్నారు. కావున ఇక్కడ వారితో ఈ ప్రశ్న అడుగబడుతోంది. ఎందుకంటే, అల్లాహ్ (సు.త.) వీటిలో దేనిని కూడా 'హరామ్ చేయలేదు.

وَمِنَ الْاِبِلِ اثْنَيْنِ وَمِنَ الْبَقَرِ اثْنَيْنِ ؕ قُلْ ءٰٓالذَّكَرَيْنِ حَرَّمَ اَمِ الْاُنْثَيَيْنِ اَمَّا اشْتَمَلَتْ عَلَيْهِ اَرْحَامُ الْاُنْثَيَيْنِ ؕ اَمْ كُنْتُمْ شُهَدَآءَ اِذْ وَصّٰىكُمُ اللّٰهُ بِهٰذَا ۚ فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا لِّيُضِلَّ النَّاسَ بِغَيْرِ عِلْمٍ ؕ اِنَّ اللّٰهَ لَا يَهْدِى الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿144﴾

144. "మరియు ఒంటెలలో రెండు (ఆడ-మగ)[96] మరియు ఆవులలో రెండు (ఆడ-మగ)." వారిని అడుగు: "ఏమీ? ఆయన నిషేధించింది, రెండు మగ జంతువులనా? లేక రెండు ఆడ జంతువులనా? లేక ఆ రెండింటి గర్భాలలో ఉన్న జంతువులనా? అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించినపుడు, మీరు సాక్షులుగా ఉన్నారా? లేకపోతే! జ్ఞానం లేకుండా ప్రజలను పెడమార్గం పట్టించటానికి అల్లాహ్ పేరుతో అబద్ధాన్ని కల్పించే వ్యక్తి కంటే మించిన దుర్మార్గుడెవడు? నిశ్చయంగా, అల్లాహ్ దుర్మార్గులకు సన్మార్గం చూపడు."

قُلْ لَّآ اَجِدُ فِىْ مَآ اُوْحِىَ اِلَىَّ مُحَرَّمًا عَلٰى طَاعِمٍ يَّطْعَمُهٗٓ اِلَّآ اَنْ يَّكُوْنَ مَيْتَةً اَوْ دَمًا مَّسْفُوْحًا اَوْ لَحْمَ خِنْزِيْرٍ فَاِنَّهٗ رِجْسٌ اَوْ فِسْقًا اُهِلَّ لِغَيْرِ اللّٰهِ بِهٖ ۚ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَّلَا عَادٍ فَاِنَّ رَبَّكَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿145﴾

145. (ఓ ప్రవక్తా!) వారికి తెలుపు: "నాపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానంలో (వహీలో): ఆహార పదార్థాలలో చచ్చిన జంతువు, కారిన రక్తం, **పంది** మాంసం - ఎందు కంటే అది అశుద్ధమైనది (రిజ్స్); లేక అల్లాహ్ కు అవిధేయతకు పాల్పడి – ఆయన పేరుతో గాక – ఇతరుల పేరుతో కోయబడిన జంతువు తప్ప, ఇతర వాటిని తినటాన్ని నిషేధించబడినట్లు నేను చూడ లేదు. కాని ఎవడైనా గత్యంతరంలేని పరిస్థితులలో రుచికోసం కాకుండా, హద్దు మీరకుండా (తింటే) నీ ప్రభువు నిశ్చయంగా క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.[97]

وَعَلَى الَّذِيْنَ هَادُوْا حَرَّمْنَا كُلَّ ذِىْ ظُفُرٍ ۚ وَمِنَ الْبَقَرِ وَالْغَنَمِ حَرَّمْنَا عَلَيْهِمْ شُحُوْمَهُمَآ اِلَّا مَا حَمَلَتْ

146. "మరియు యూద మతం అవలంబించిన వారికి మేము గోళ్లు ఉన్న అన్ని జంతువులను నిషేధించాము.[98] మరియు వారికి ఆవు మరియు మేకలలో,

96) ఈ నాలుగు జతలు కలిసి మొత్తం ఎనిమిది పశువులు అవుతాయి.
97) చూడండి, 2:173 మరియు 5:3.
98) గోళ్లున్న జంతువులు అంటే, వాటి వ్రేళ్లు విడివిడిగా లేని జంతువులు ఉదా: ఒంటెలు, బాతులు, నిప్పుకోడి (ఉష్ట్రపక్షి), ఆవులు మరియు మేకలు మొదలైనవి, యూదుల కొరకు 'హరామ్ చేయబడ్డాయి. కేవలం వ్రేళ్లు విడిగా ఉన్న పశు-పక్షులు మాత్రమే వారికి 'హలాల్ చేయబడ్డాయి.

ظُهُوْرُهُمَآ اَوِ الْحَوَايَآ اَوْ مَا اخْتَلَطَ بِعَظْمٍ ؕ ذٰلِكَ جَزَيْنٰهُمْ بِبَغْيِهِمْ ۖ وَاِنَّا لَصٰدِقُوْنَ ﴿146﴾

వాటి వీపులకు లేదా ప్రేగులకు తగిలి వున్న మరియు ఎముకలలో మిశ్రమమై ఉన్న క్రొవ్వు తప్ప, మిగతా (క్రొవ్వును) నిషేధించాము. ఇది వారి తలబిరుసుతనానికి విధించిన శిక్ష. మరియు నిశ్చయంగా, మేము సత్యవంతులము!"

فَاِنْ كَذَّبُوْكَ فَقُلْ رَّبُّكُمْ ذُوْ رَحْمَةٍ وَّاسِعَةٍ ۚ وَلَا يُرَدُّ بَاْسُهٗ عَنِ الْقَوْمِ الْمُجْرِمِيْنَ ﴿147﴾

147. (ఓ ము'హమ్మద్!) ఒకవేళ వారు నిన్ను అసత్యుడవని తిరస్కరిస్తే! [99] నీవు వారితో ఇలా అను: "మీ ప్రభువు విస్తృత కారుణ్యం కలవాడు, మరియు ఆయన శిక్ష పాపిష్ఠి ప్రజలపై పడకుండా నివారించబడదు."

سَيَقُوْلُ الَّذِيْنَ اَشْرَكُوْا لَوْ شَآءَ اللّٰهُ مَآ اَشْرَكْنَا وَلَآ اٰبَآؤُنَا وَلَا حَرَّمْنَا مِنْ شَيْءٍ ؕ كَذٰلِكَ كَذَّبَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ حَتّٰى ذَاقُوْا بَاْسَنَا ؕ قُلْ هَلْ عِنْدَكُمْ مِّنْ عِلْمٍ فَتُخْرِجُوْهُ لَنَا ؕ اِنْ تَتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ وَاِنْ اَنْتُمْ اِلَّا تَخْرُصُوْنَ ﴿148﴾

148. ఆయనకు (అల్లాహ్‌కు) సాటి (భాగస్వాములు) కల్పించే వారు అంటారు: "ఒకవేళ అల్లాహ్ కోరితే మేము గానీ, మా తండ్రి-తాతలు గానీ ఆయనకు సాటికల్పించే వారమూ కాము మరియు దేనినీ నిషేధించి ఉండేవారమూ కాము." వారికి పూర్వం వారు కూడా మా శిక్షను రుచి చూడనంత వరకు ఇదే విధంగా తిరస్కరించారు. వారిని అడుగు: "మీ వద్ద ఏదైనా (రూఢి అయిన) జ్ఞానం ఉందా! ఉంటే మా ముందు పెట్టండి. మీరు కేవలం కల్పనలను అనుసరిస్తున్నారు. మరియు మీరు కేవలం ఊహాగానాలే చేస్తున్నారు."

قُلْ فَلِلّٰهِ الْحُجَّةُ الْبَالِغَةُ ۚ فَلَوْ شَآءَ لَهَدٰىكُمْ اَجْمَعِيْنَ ﴿149﴾

149. ఇలా అను: "పరిపూర్ణమైన వాదన అల్లాహ్‌దే. ఆయన గనక తలచుకుంటే మీ అందరికీ సన్మార్గం చూపి ఉండేవాడు."

قُلْ هَلُمَّ شُهَدَآءَكُمُ الَّذِيْنَ يَشْهَدُوْنَ اَنَّ اللّٰهَ حَرَّمَ هٰذَا ۚ فَاِنْ شَهِدُوْا فَلَا تَشْهَدْ مَعَهُمْ ۚ وَلَا

150. (ఇంకా) ఇలా అను: " 'నిశ్చయంగా, అల్లాహ్ ఈ వస్తువులను నిషేధించాడు.' అని సాక్ష్యమిచ్చే మీ సాక్షులను తీసుకొనిరండి." ఒకవేళ వారు అలా సాక్ష్యమిస్తే, నీవు వారితో కలిసి సాక్ష్యమివ్వకు. మరియు మా సూచన

99) చూడండి, 3:93.

تَتَّبِعْ اَهْوَآءَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَالَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ وَهُمْ بِرَبِّهِمْ يَعْدِلُوْنَ ﴿150﴾

లను అసత్యాలని తిరస్కరించేవారి మరియు పరలోకము నందు విశ్వాసం లేనివారి మరియు ఇతరులను తమ ప్రభువుకు సమానులుగా నిలబెట్ట వారి మనో వాంఛలను నీవు ఏ మాత్రం అనుసరించకు! (3/8)

قُلْ تَعَالَوْا اَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ اَلَّا تُشْرِكُوْا بِهٖ شَيْـًٔا وَّبِالْوَالِدَيْنِ اِحْسَانًا ۚ وَلَا تَقْتُلُوْٓا اَوْلَادَكُمْ مِّنْ اِمْلَاقٍ ؕ نَحْنُ نَرْزُقُكُمْ وَاِيَّاهُمْ ۚ وَلَا تَقْرَبُوا الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِيْ حَرَّمَ اللّٰهُ اِلَّا بِالْحَقِّ ؕ ذٰلِكُمْ وَصّٰىكُمْ بِهٖ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿151﴾

151. * ఇలా అను: "రండి మీ ప్రభువు మీపై నిషేధించిన వాటిని మీకు చదివి వినిపిస్తాను: 'మీరు ఆయనకు దేనిని సాటి (భాగస్వామిగా) కల్పించకండి. [100] మరియు తల్లి-దండ్రులతో మంచిగా ప్రవర్తించండి. మరియు **పేదరికానికి భయపడి మీ సంతానాన్ని చంపకండి.** [101] మేమే మీకూ మరియు వారికి కూడా ఆహారాన్ని ప్రసాదిస్తాము. మరియు బహిరంగంగా గానీ, లేదా దొంగచాటుగా గానీ అశ్లీలమైన (సిగ్గుమాలిన) పనులను సమీపించకండి. అల్లాహ్ నిషేధించిన ప్రాణిని, సత్యబద్ధంగా తప్ప చంపకండి. [102] మీరు అర్థం చేసుకోవటానికి, ఈ విషయాలను ఆయన మీకు ఆజ్ఞాపిస్తున్నాడు.

وَلَا تَقْرَبُوْا مَالَ الْيَتِيْمِ اِلَّا بِالَّتِيْ هِيَ اَحْسَنُ حَتّٰى يَبْلُغَ اَشُدَّهٗ ۚ وَاَوْفُوا الْكَيْلَ وَالْمِيْزَانَ بِالْقِسْطِ ۚ لَا نُكَلِّفُ نَفْسًا اِلَّا وُسْعَهَا ۚ وَاِذَا قُلْتُمْ فَاعْدِلُوْا وَلَوْ كَانَ ذَا

152. " 'మరియు అనాథుడు తన యుక్త వయస్సుకు చేరనంత వరకు అతని ఆస్తిని, బాగుపరచటానికి తప్ప ఇతర ఉద్దేశ్యంతో సమీపించకండి. కొలవటంలో మరియు తూచటంలో న్యాయాన్ని పాటించండి. ఏ ప్రాణిపై మేము దాని శక్తికి మించిన భారాన్ని మోపము. పలికితే న్యాయమే పలకండి, అది

---

100) షిర్క్: ఇతరులను అల్లాహ్ (సు.త.)కు సాటి (భాగస్వాములుగా) కల్పించటం. అది మహా పాపం. దాని కెట్టి పరిహారం లేదు. అది క్షమించబడని పాపం. షిర్కు చేసే వారికి స్వర్గం 'హరాం మరియు నరకం అనివార్యం చేయబడ్డాయి. ఈ విషయం దివ్య ఖుర్ఆన్‌లో మాటి మాటికీ ఎన్నోసార్లు విశదీకరించబడింది.

101) అంటే ఫామిలీ ప్లానింగ్ కొరకు చేసే అబార్షన్లు మొదలైనవి.

102) చూడండి, 2:179.

قُرْبٰى ۚ وَبِعَهْدِ اللّٰهِ اَوْفُوْا ؕ ذٰلِكُمْ وَصّٰىكُمْ بِهٖ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ﴿152﴾

మీ దగ్గరి బంధువుకు (ప్రతికూలమైనది) అయినా సరే! అల్లాహ్‌తో చేసిన ఒప్పందమును పూర్తి చేయండి. మీరు జ్ఞాపకముంచుకోవాలని ఆయన మీకు ఈ విషయాలను ఆజ్ఞాపిస్తున్నాడు.

وَاَنَّ هٰذَا صِرَاطِىْ مُسْتَقِيْمًا فَاتَّبِعُوْهُ ۚ وَلَا تَتَّبِعُوا السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَنْ سَبِيْلِهٖ ؕ ذٰلِكُمْ وَصّٰىكُمْ بِهٖ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿153﴾

153. " 'మరియు నిశ్చయంగా, ఇదే నా రుజుమార్గం కావున మీరు దీనినే అనుసరించండి. ఇతర మార్గాలను అనుసరించకండి. అవి మిమ్మల్ని ఆయన (అల్లాహ్) మార్గం నుండి తప్పిస్తాయి. మీరు భయ-భక్తులు కలిగి ఉండాలని ఆయన మిమ్మల్ని ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాడు.' "

ثُمَّ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ تَمَامًا عَلَى الَّذِىْۤ اَحْسَنَ وَتَفْصِيْلًا لِّكُلِّ شَىْءٍ وَّهُدًى وَّرَحْمَةً لَّعَلَّهُمْ بِلِقَآءِ رَبِّهِمْ يُؤْمِنُوْنَ ﴿154﴾

154. తరువాత మేము మూసాకు – సజ్జనుల పై మా అనుగ్రహాన్ని పూర్తి చేయటానికి, ప్రతి విషయాన్ని వివరించటానికి మరియు మార్గదర్శకత్వం మరియు కరుణను చూపటానికి మరియు వారు తమ ప్రభువును దర్శించవలసి ఉన్న దానిని విశ్వసించటానికి – గ్రంథాన్ని ప్రసాదించాము.

وَهٰذَا كِتٰبٌ اَنْزَلْنٰهُ مُبٰرَكٌ فَاتَّبِعُوْهُ وَاتَّقُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿155﴾

155. మరియు ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) మేము శుభప్రదంగా అవతరింపజేశాము. కావున దీనిని మీరు అనుసరించండి, భయ భక్తులు కలిగి ఉండండి. తద్వారా మీరు కరుణించబడే అవకాశముంది!

اَنْ تَقُوْلُوْۤا اِنَّمَاۤ اُنْزِلَ الْكِتٰبُ عَلٰى طَآئِفَتَيْنِ مِنْ قَبْلِنَا ۖ وَاِنْ كُنَّا عَنْ دِرَاسَتِهِمْ لَغٰفِلِيْنَ ﴿156﴾

156. లేకుంటే మీరు: "వాస్తవానికి మాకు పూర్వం ఉన్న రెండు వర్గాల వారికి (యూదులకు మరియు క్రైస్తవులకు) గ్రంథం అవతరింపజేయబడింది, కాని వారు చదివేదేమిటో మేము ఎరుగము." అని అంటారని!

اَوْ تَقُوْلُوْا لَوْ اَنَّاۤ اُنْزِلَ عَلَيْنَا الْكِتٰبُ لَكُنَّاۤ اَهْدٰى مِنْهُمْ ۚ فَقَدْ جَآءَكُمْ بَيِّنَةٌ مِّنْ رَّبِّكُمْ

157. లేదా మీరు: "ఒకవేళ నిశ్చయంగా, మా పై గ్రంథం అవతరింపజేయబడి ఉంటే మేమూ వారి కంటే ఉత్తమ రీతిలో సన్మార్గం మీద నడిచి ఉండే వారము." అని అంటారని.

وَهُدًى وَّرَحْمَةٌ ۚ فَمَنْ اَظْلَمُ مِمَّنْ كَذَّبَ بِاٰيٰتِ اللّٰهِ وَصَدَفَ عَنْهَا ؕ سَنَجْزِى الَّذِيْنَ يَصْدِفُوْنَ عَنْ اٰيٰتِنَا سُوْٓءَ الْعَذَابِ بِمَا كَانُوْا يَصْدِفُوْنَ ﴿157﴾

కాబట్టి వాస్తవానికి ఇప్పుడు మీ ప్రభువు తరపు నుండి మీ వద్దకు ఒక స్పష్టమైన ప్రమాణం, మార్గదర్శకత్వం మరియు కారుణ్యం (ఈ ఖుర్ఆన్) వచ్చింది. ఇక అల్లాహ్ సూచనలను అసత్యాలని పలికేవాడి కంటే, వాటి పట్ల వైముఖ్యం ప్రదర్శించే వాడికంటే, మించిన దుర్మార్గుడెవడు? కాబట్టి మా సూచనల పట్ల విముఖత చూపేవారికి, వారి ఈ వైముఖ్యానికి ఫలితంగా భయంకర మైన శిక్ష విధిస్తాము.

هَلْ يَنْظُرُوْنَ اِلَّآ اَنْ تَاْتِيَهُمُ الْمَلٰٓئِكَةُ اَوْ يَاْتِيَ رَبُّكَ اَوْ يَاْتِيَ بَعْضُ اٰيٰتِ رَبِّكَ ؕ يَوْمَ يَاْتِيْ بَعْضُ اٰيٰتِ رَبِّكَ لَا يَنْفَعُ نَفْسًا اِيْمَانُهَا لَمْ تَكُنْ اٰمَنَتْ مِنْ قَبْلُ اَوْ كَسَبَتْ فِيْٓ اِيْمَانِهَا خَيْرًا ؕ قُلِ انْتَظِرُوْٓا اِنَّا مُنْتَظِرُوْنَ ﴿158﴾

158. ఏమి? వారు తమవద్దకు దైవదూతలు రావాలని గానీ, లేక నీ ప్రభువు రావాలని గానీ, లేదా నీ ప్రభువు యొక్క కొన్ని (బహిరంగ) నిదర్శనాలు రావాలని గానీ ఎదురుచూస్తున్నారా? నీ ప్రభువు యొక్క కొన్ని (బహిరంగ) నిదర్శనాలు వచ్చేరోజున, పూర్వం విశ్వసించకుండా, ఆ రోజున విశ్వసించిన వ్యక్తికీ లేదా విశ్వసించి కూడా ఏ మంచినీ సంపాదించుకోని వ్యక్తికీ, తన విశ్వాసం వల్ల (ఆ రోజు) ఏ ప్రయోజనం చేకూరదు. వారితో ఇలా అను: "మీరు నిరీక్షించండి. నిశ్చయంగా, మేము కూడా నిరీక్షిస్తాము." [103]

اِنَّ الَّذِيْنَ فَرَّقُوْا دِيْنَهُمْ وَكَانُوْا شِيَعًا لَّسْتَ مِنْهُمْ فِيْ شَيْءٍ ؕ اِنَّمَآ اَمْرُهُمْ اِلَى اللّٰهِ ثُمَّ يُنَبِّئُهُمْ بِمَا كَانُوْا يَفْعَلُوْنَ ﴿159﴾

159. నిశ్చయంగా, ఎవరైతే తమ ధర్మమును ముక్క చెక్కలుగా చేసి, వేర్వేరు వర్గాలుగా చీలిపోయారో, వారితో నీకు ఎలాంటి సంబంధం లేదు. నిశ్చయంగా, వారి వ్యవహారం అల్లాహ్ ఆధీనంలో ఉంది. తరువాత ఆయనే వారు చేస్తూ ఉన్న కర్మలను గురించి వారికి తెలుపుతాడు. [104]

---

103) చూ. 40:84-85; 47:18., 'స. బు. పు. 6 'హ.నం. 159 మరియు పు 9 'హ. 245.
104) చూడండి, 3:105.

مَنْ جَآءَ بِالْحَسَنَةِ فَلَهٗ عَشْرُ اَمْثَالِهَا ۚ وَمَنْ جَآءَ بِالسَّيِّئَةِ فَلَا يُجْزٰٓى اِلَّا مِثْلَهَا وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿160﴾

160. ఎవడు ఒక సత్కార్యం చేస్తాడో అతనికి, దానికి పదిరెట్లు ప్రతిఫలం ఉంటుంది. మరియు ఎవడు ఒక పాపకార్యం చేస్తాడో, అతనికి దానంతటి శిక్షయే ఉంటుంది. మరియు వారి కెలాంటి అన్యాయం జరుగదు.[105]

قُلْ اِنَّنِىْ هَدٰىنِىْ رَبِّىْٓ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۚ دِيْنًا قِيَمًا مِّلَّةَ اِبْرٰهِيْمَ حَنِيْفًا ۚ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ﴿161﴾

161. వారితో ఇలా అను: "నిశ్చయంగా, నా ప్రభువు నాకు రుజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేశాడు. అదే సరైన ధర్మం. ఏకదైవ సిద్ధాంతమైన ఇబ్రాహీమ్ ధర్మం. అతను అల్లాహ్‌కు సాటి కల్పించే వారిలో చేరిన వాడు కాడు!"

قُلْ اِنَّ صَلَاتِىْ وَنُسُكِىْ وَمَحْيَاىَ وَمَمَاتِىْ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ﴿162﴾

162. (ఇంకా) ఇలా అను: "నిశ్చయంగా, నా నమా'జ్, నా బలి (ఖుర్బాని),[106] నా జీవితం మరియు నా మరణం, సర్వలోకాలకు ప్రభువైన, అల్లాహ్ కొరకే!

لَا شَرِيْكَ لَهٗ ۚ وَبِذٰلِكَ اُمِرْتُ وَاَنَا اَوَّلُ الْمُسْلِمِيْنَ ﴿163﴾

163. "ఆయనకు ఎలాంటి భాగస్వామి (సాటి) లేడు. మరియు నేను ఇదేవిధంగా ఆదేశించబడ్డాను మరియు నేను ముస్లింలలో (అల్లాహ్‌కు విధేయులైనవారిలో) మొట్ట మొదటి వాడను!"[107]

---

105) చూడండి, 6:12. ఇంకా చూడండి, 'స. బు'ఖారీ, పు. 8, 'హ.నం. 498.

106) *నుసుకున్:* Ritual, బలి, ఉపహారం, అర్పణ, భక్తి మరియు ఆరాధన యొక్క ఇతర అన్నీ రూపాలకు కూడా వర్తిస్తుంది.

107) ఈ విధంగా ఎంతోమంది ప్రవక్తలు ('అలైహిమ్. స.) అన్నారు. "మేము ఇలాంటి ఎ'హే ప్రవక్తలందరికీ ('అలైహిమ్. స.) పంపాము." అని అల్లాహ్ (సు.త.) అన్నాడు. చూ. 21:25; నూ'హ్ ('అ.స.) ఇదే ప్రకటించారు, 10:72; ఇబ్రాహీమ్ ('అ.స.) కూడా ఇలాగే అన్నారు, 2:131; ఇబ్రాహీమ్ మరియు య'అఖూబ్ ('అలైహిమ్ స.లు) కూడా తమ సంతానంతో ఇదేవిధంగా అన్నారు, 2:132. యూసుఫ్ ('అ.స.) ఇలాగే ప్రార్థించారు, 12:101. మూసా ('అ.స.) ఇలాగే తన జాతి వారితో అన్నారు, 10:84. 'ఈసా ('అ.స.) కూడా 'హవారియ్యూలతో ఇలాగే అన్నారు, 5:111.

قُلْ اَغَيْرَ اللّٰهِ اَبْغِيْ رَبًّا وَّهُوَ رَبُّ كُلِّ شَيْءٍ ؕ وَلَا تَكْسِبُ كُلُّ نَفْسٍ اِلَّا عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ وِّزْرَ اُخْرٰى ۚ ثُمَّ اِلٰى رَبِّكُمْ مَّرْجِعُكُمْ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿164﴾

164. ఇలా అను: "ఏమీ? నేను అల్లాహ్‌ను వదలి ఇతరునిని ప్రభువుగా అర్థించాలా? ఆయనే ప్రతి దానికీ ప్రభువు! ప్రతి వ్యక్తి తాను సంపాదించిందే అనుభవిస్తాడు. మరియు బరువు మోసేవాడు ఎవ్వడూ ఇతరుల బరువును మోయడు. [108] చివరకు మీరంతా మీ ప్రభువు వైపునకే మరలి పోవలసి ఉంది. అప్పుడు ఆయన మీరు ఏ విషయాలను గురించి భేదాభిప్రాయాలు కలిగి ఉండేవారో వాటిని మీకు తెలియజేస్తాడు."

وَهُوَ الَّذِيْ جَعَلَكُمْ خَلٰٓئِفَ الْاَرْضِ وَرَفَعَ بَعْضَكُمْ فَوْقَ بَعْضٍ دَرَجٰتٍ لِّيَبْلُوَكُمْ فِيْ مَآ اٰتٰىكُمْ ؕ اِنَّ رَبَّكَ سَرِيْعُ الْعِقَابِ ۖ وَاِنَّهٗ لَغَفُوْرٌ رَّحِيْمٌ ﴿165﴾

165. మరియు ఆయనే మిమ్మల్ని భూమి మీద తరతరాలుగా వచ్చే మానవ జాతిగా (ఉత్తరాధికారులుగా) చేసి [109] – మీ కిచ్చిన దానితో మిమ్మల్ని పరీక్షించటానికి – మీలో కొందరికి మరికొందరిపై ఉన్నత స్థానాన్ని ఇచ్చాడు. నిశ్చయంగా, నీ ప్రభువు శిక్ష విధించటంలో అతి శీఘ్రుడు, మరియు నిశ్చయంగా, ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. (**1/2**)

*****

108) అల్లాహ్ (సు.త.) ప్రతి ఒక్కనికి అతని కర్మలకు తగిన ప్రతిఫలమిస్తాడు. మంచి చేసిన వానికి మంచి ఫలితం మరియు చెడు చేసినవానికి దానికి తగిన శిక్ష. అల్లాహుతఆలా ఒకని పాప భారాన్ని మరొకనిపై మోపడు. ఏ వ్యక్తి కూడా ఇతరుల పాప భారాన్ని మోయడు. ఏ వ్యక్తిపై కూడా – అతడు ప్రవక్త ('అ.స.) అయినా సరే – ఇతరుల పాపభారం మోపబడదని అల్లాహ్ (సు.త.) ఈ ఆయత్‌లో స్పష్టంగా తెలుపుతున్నాడు. అంటే **మానవుల పాప భారాలను మోయటానికి 'ఈసా ('అ.స.) సిలువపై ఎక్కారనే క్రైస్తవుల అపోహను ఈ ఆయత్ ఖండిస్తోంది.**

109) చూడండి, 2:30, వ్యాఖ్యానం-22. ***

7. సూరహ్ అల్-అ'అరాఫ్

سُورَةُ الأَعْرَافِ

అల్-అ'అరాఫు: అంటే **ఎత్తైన ప్రదేశాలు** అని అర్థం. స్వర్గ-నరకాల మధ్య ఉన్న గోడ మీది స్థలాన్ని *అల్-అ'అరాఫు* అంటారు. ఈ సూరహ్ **మక్కహ్** చివరి సంవత్సరంలో, *సూరహ్ అల్-అన్'ఆమ్* (**6**) కంటే ముందు అవతరింపజేయబడింది. ఈ సూరహ్‌లో ఆదమ్ మరియు అతని భార్య 'హవ్వా ('అలైహిమ్ స.)ల గాథ ఉంది (*ఆయత్‌లు* 19-25). నూ'హ్, హూద్, 'సాలి'హ్, లూ'త్, షు'ఐబ్ మరియు మూసా ('అలైహిమ్ స.)ల గాథలు కూడా ఉన్నాయి. *"మరియు చివరి ప్రవక్త ము'హమ్మద్ ('స'అ.స.), కేవలం శుభవార్తలు ఇచ్చేవారు, హెచ్చరిక చేసేవారు, అల్లాహ్ (సు.త.) యొక్క దాసులు మరియు అతనికి ('స'అ.స.) ఏవిధమైన అగోచర జ్ఞానం గాని, అప్రకృతిక, అద్భుత శక్తులు గాని లేవు"*, అని ఆయత్ **188**లో వివరించబడింది. ము'హమ్మద్ ('స'అ.స.), అల్లాహు త'ఆలాను మాత్రమే ఆరాధించటానికి ఎన్నడూ అహంభావం చూపలేదు. (*ఆయత్* 206). ఈ సూరహ్ పేరు **46**వ *ఆయత్* నుండి తీసుకోబడింది. ఇందులో **206** *ఆయాతు*లున్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. * *అలిఫ్-లామ్-మీమ్-'సాద్!*

الٓمّٓصٓ ①

2. (ఓ ము'హమ్మద్!) ఈ గ్రంథం నీపై అవతరింపజేయబడింది. కావున దీని గురించి నీ హృదయంలో ఏవిధమైన సంకోచం ఉండకూడదు. ఇది నీవు (సన్మార్గం నుండి తప్పే వారికి) హెచ్చరిక చేయటానికి (అవతరింపజేయబడింది); మరియు ఇది విశ్వాసులకొక హితోపదేశం.

كِتٰبٌ اُنْزِلَ اِلَيْكَ فَلَا يَكُنْ فِيْ صَدْرِكَ حَرَجٌ مِّنْهُ لِتُنْذِرَ بِهٖ وَذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ②

3. (ప్రజలారా!) మీ ప్రభువు తరపు నుండి మీపై అవతరింపజేయబడిన దానిని (ఈ ఖుర్ఆన్‌ను) అనుసరించండి. మరియు ఆయన (అల్లాహ్)ను కాదని ఇతర స్నేహితులను (సహాయకులను) అనుసరించకండి. మీరు ఎంతో తక్కువగా ఈ హితబోధను స్వీకరిస్తున్నారు!

اِتَّبِعُوْا مَآ اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ وَلَا تَتَّبِعُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ ؕ قَلِيْلًا مَّا تَذَكَّرُوْنَ ③

4. మరియు మేము ఎన్నో నగరాలను (వాటి నేరాలకు గాను) నాశనం చేశాము.

وَكَمْ مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا فَجَآءَهَا بَاْسُنَا بَيَاتًا اَوْ هُمْ قَآئِلُوْنَ ④

వాటిపై, మా శిక్ష (అకస్మాత్తుగా) రాత్రివేళలో గానీ, లేదా మధ్యాహ్నం వారు విశ్రాంతి తీసుకునే సమయంలో గానీ వచ్చిపడింది.

فَمَا كَانَ دَعْوٰىهُمْ اِذْ جَآءَهُمْ بَاْسُنَآ اِلَّآ اَنْ قَالُوْٓا اِنَّا كُنَّا ظٰلِمِيْنَ ⑤

5. వారిపై మా శిక్ష వచ్చి పడినప్పుడు వారి రోదన: "నిశ్చయంగా, మేము దుర్మార్గులముగా ఉండే వారం!" అని అనడం తప్ప మరేమీ లేకుండింది. [1]

فَلَنَسْـَٔلَنَّ الَّذِيْنَ اُرْسِلَ اِلَيْهِمْ وَلَنَسْـَٔلَنَّ الْمُرْسَلِيْنَ ⑥

6. కావున ఎవరి వద్దకు ప్రవక్తలు పంపబడ్డారో, వారిని మేము తప్పక ప్రశ్నిస్తాము. మరియు ప్రవక్తలను కూడా తప్పక ప్రశ్నిస్తాము.[2]

فَلَنَقُصَّنَّ عَلَيْهِمْ بِعِلْمٍ وَّمَا كُنَّا غَآئِبِيْنَ ⑦

7. అప్పుడు మేము (జరిగిందంతా) వారికి పూర్తి జ్ఞానంతో వివరిస్తాము. మరియు మేము హాజరు లేకుండా లేము. [3]

وَالْوَزْنُ يَوْمَئِذِ ِالْحَقُّ ۚ فَمَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ⑧

8. మరియు ఆ రోజు (కర్మల) తూకం న్యాయంగా జరుగుతుంది. కావున ఎవరి తూనికలు బరువుగా ఉంటాయో అలాంటి వారే సఫలీకృతులు అవుతారు. [4]

وَمَنْ خَفَّتْ مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ الَّذِيْنَ خَسِرُوْٓا اَنْفُسَهُمْ بِمَا كَانُوْا بِاٰيٰتِنَا يَظْلِمُوْنَ ⑨

9. మరియు ఎవరి తూనికలు తేలికగా ఉంటాయో, అలాంటి వారు మా సూచనలను దుర్మార్గంతో తిరస్కరిస్తూ ఉండటం వలన తమను తాము నష్టానికి గురిచేసు కున్నవారు.[5]

وَلَقَدْ مَكَّنّٰكُمْ فِى الْاَرْضِ وَجَعَلْنَا لَكُمْ فِيْهَا مَعَايِشَ ۗ قَلِيْلًا مَّا تَشْكُرُوْنَ ⑩ ع

10. మరియు వాస్తవానికి మేము మిమ్మల్ని భూమిలో స్థిరపరిచాము మరియు అందులో మీకు జీవన వసతులను కల్పించాము. (అయినా) మీరు కృతజ్ఞత చూపేది చాలా తక్కువ.

---

1) కాని అప్పుడది వారికి ఏ విధంగానూ పనికిరాదు. చూడండి, 40:85.

2) చూడండి, 5:109.

3) అంటే అల్లాహ్ (సు.త.)కు ప్రతి ప్రత్యక్ష-పరోక్ష, గోచర-అగోచర, విషయాల జ్ఞానం ఉంది. **అల్లాహుత'ఆలా తన జ్ఞానంతో ప్రతిచోట ఉంటాడు.**

4) చూడండి, 101:6-7 మరియు 'స. బు'ఖారీ, పు. 9, 'హ. 652.

5) చూడండి, 101:8-11.

وَلَقَدْ خَلَقْنٰكُمْ ثُمَّ صَوَّرْنٰكُمْ ثُمَّ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ ۖ فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ۗ لَمْ يَكُنْ مِّنَ السّٰجِدِيْنَ ⑪

11. మరియు వాస్తవానికి మేము మిమ్మల్ని సృష్టించాము, పిదప మీ రూపాన్ని తీర్చి దిద్దాము. ఆ పిదప దైవదూతలను: "మీరు ఆదమ్‌కు సాష్టాంగం (సజ్దా) చేయండి!" అని ఆదేశించగా, ఒక్క ఇబ్లీస్ తప్ప అందరూ సాష్టాంగం (సజ్దా) చేసారు, అతడు సాష్టాంగం చేసేవారిలో చేరలేదు. [6]

قَالَ مَا مَنَعَكَ اَلَّا تَسْجُدَ اِذْ اَمَرْتُكَ ۗ قَالَ اَنَا خَيْرٌ مِّنْهُ ۚ خَلَقْتَنِيْ مِنْ نَّارٍ وَّخَلَقْتَهٗ مِنْ طِيْنٍ ⑫

12. (అప్పుడు అల్లాహ్) అన్నాడు: "(ఓ ఇబ్లీస్!) నేను ఆజ్ఞాపించినప్పటికీ, సాష్టాంగం చేయ కుండా నిన్ను ఆపింది ఏమిటి?" దానికి (ఇబ్లీస్): "నేను అతనికంటే శ్రేష్ఠుడను. నీవు నన్ను అగ్నితో సృష్టించావు మరియు అతనిని మట్టితో సృష్టించావు." అని జవాబిచ్చాడు. [7]

قَالَ فَاهْبِطْ مِنْهَا فَمَا يَكُوْنُ لَكَ اَنْ تَتَكَبَّرَ فِيْهَا فَاخْرُجْ اِنَّكَ مِنَ الصّٰغِرِيْنَ ⑬

13. (అప్పుడు అల్లాహ్) ఆజ్ఞాపించాడు: "నీవిక్కడి నుండి దిగిపో! ఇక్కడ గర్వపడటం నీకు తగదు, కావున వెళ్లిపో! నిశ్చయంగా, నీవు నీచులలో చేరావు!"

قَالَ اَنْظِرْنِيْٓ اِلٰى يَوْمِ يُبْعَثُوْنَ ⑭

14. (ఇబ్లీస్) ఇలా వేడుకున్నాడు: "వారు తిరిగి లేపబడే (పునరుత్థాన) దినం వరకు నాకు వ్యవధి నివ్వు!"

قَالَ اِنَّكَ مِنَ الْمُنْظَرِيْنَ ⑮

15. (అల్లాహ్) సెలవిచ్చాడు: "నిశ్చయంగా నీకు వ్యవధి ఇవ్వబడుతుంది!"

قَالَ فَبِمَآ اَغْوَيْتَنِيْ لَاَقْعُدَنَّ لَهُمْ صِرَاطَكَ الْمُسْتَقِيْمَ ⑯

16. (దానికి ఇబ్లీస్) అన్నాడు: "నీవు నన్ను భ్రష్టుణ్ణి చేసినందుకు, నేను కూడా వారి కొరకు నీ రుజుమార్గంపై మాటువేసి కూర్చుంటాను!

ثُمَّ لَاٰتِيَنَّهُمْ مِّنْۢ بَيْنِ اَيْدِيْهِمْ وَمِنْ خَلْفِهِمْ وَعَنْ اَيْمَانِهِمْ وَعَنْ شَمَاۤىِٕلِهِمْ ۗ وَلَا تَجِدُ اَكْثَرَهُمْ شٰكِرِيْنَ ⑰

17. "తరువాత నేను వారి ముందు నుండి, వారి వెనుక నుండి, వారి కుడివైపు నుండి మరియు వారి ఎడమవైపు నుండి, వారి వైపుకు వస్తూ ఉంటాను. మరియు వారిలో అనేకులను నీవు కృతజ్ఞులుగా పొందవు!" [8]

---

6) చూడండి, 2:30-34.

7) చూడండి, 18:50, 38:76. అతడు (ఇబ్లీస్) జిన్నా తులలోని వాడు.

8) చూడండి, 34:20.

قَالَ اخْرُجْ مِنْهَا مَذْءُوْمًا مَّدْحُوْرًا ؕ لَمَنْ تَبِعَكَ مِنْهُمْ لَاَمْلَـَٔنَّ جَهَنَّمَ مِنْكُمْ اَجْمَعِيْنَ ⑱

18. (అల్లాహ్) జవాబిచ్చాడు: "నీవిక్కడి నుండి అవమానించబడి, బహిష్కృతుడవై వెళ్లిపో! వారిలో ఎవరైతే నిన్ను అనుసరిస్తారో! మీ అందరితో నిశ్చయంగా, నేను నరకాన్ని నింపుతాను."

وَيٰۤاٰدَمُ اسْكُنْ اَنْتَ وَزَوْجُكَ الْجَنَّةَ فَكُلَا مِنْ حَيْثُ شِئْتُمَا وَلَا تَقْرَبَا هٰذِهِ الشَّجَرَةَ فَتَكُوْنَا مِنَ الظّٰلِمِيْنَ ⑲

19. మరియు: "ఓ ఆదమ్! నీవూ మరియు నీ భార్యా స్వర్గంలో నివసించండి. మరియు మీరిద్దరూ మీకు ఇష్టమైన చోటునుండి తినండి, కానీ ఈ చెట్టు దరిదాపులకు పోకండి![9] అలా చేస్తే మీరిద్దరూ దుర్మార్గులలో చేరిన వారవుతారు."

فَوَسْوَسَ لَهُمَا الشَّيْطٰنُ لِيُبْدِيَ لَهُمَا مَا وٗرِيَ عَنْهُمَا مِنْ سَوْاٰتِهِمَا وَقَالَ مَا نَهٰىكُمَا رَبُّكُمَا عَنْ هٰذِهِ الشَّجَرَةِ اِلَّاۤ اَنْ تَكُوْنَا مَلَكَيْنِ اَوْ تَكُوْنَا مِنَ الْخٰلِدِيْنَ ⑳

20. ఆ పిదప షై'తాన్ – వారిద్దరి చూపులకు మరుగుగా ఉన్న వారిద్దరి మర్మ స్థానాలను వారికి బహిర్గతం చేయటానికి, రహస్యంగా వారి చెవులలో అన్నాడు: "మీరిద్దరూ దైవదూతలు అయిపోతారని, లేదా మీరిద్దరూ శాశ్వత జీవితాన్ని పొందుతారని మీరిద్దరి ప్రభువు, మీ ఇద్దరినీ ఈ వృక్షం నుండి నివారించాడు!"[10]

وَقَاسَمَهُمَاۤ اِنِّيْ لَكُمَا لَمِنَ النّٰصِحِيْنَ ㉑

21. మరియు (షై'తాన్) వారిద్దరితో ప్రమాణం చేస్తూ పలికాడు: "నిశ్చయంగా, నేను మీరిద్దరి శ్రేయోభిలాషిని!"

فَدَلّٰىهُمَا بِغُرُوْرٍ ۚ فَلَمَّا ذَاقَا الشَّجَرَةَ بَدَتْ لَهُمَا سَوْاٰتُهُمَا وَطَفِقَا يَخْصِفٰنِ عَلَيْهِمَا مِنْ وَّرَقِ الْجَنَّةِ ؕ وَنَادٰىهُمَا رَبُّهُمَاۤ اَلَمْ اَنْهَكُمَا عَنْ تِلْكُمَا الشَّجَرَةِ

22. ఈ విధంగా వారిద్దరిని మోసపుచ్చి, తన (పన్నుగడ) వైపునకు త్రిప్పుకున్నాడు. వారిద్దరూ ఆ వృక్షమును (ఫలమును) రుచి చూడగానే వారిద్దరి మర్మాంగాలు వారికి బహిర్గతమయ్యాయి. అప్పుడు వారు తమపై (శరీరాలపై) స్వర్గపు ఆకులను కప్పుకోసాగారు. మరియు వారిద్దరి ప్రభువు వారిద్దరిని పిలిచి అన్నాడు: "ఏమి? నేను మీ ఇద్దరినీ ఈ చెట్టు వద్దకు పోవద్దని

9) చూడండి, 2:35-36.
10) చూడండి, 20:120.

وَاَقُلْ لَّكُمَآ اِنَّ الشَّيْطٰنَ لَكُمَا عَدُوٌّ مُّبِيْنٌ ﴿22﴾

వారించలేదా? మరియు నిశ్చయంగా, షైతాన్ మీ ఇద్దరి యొక్క బహిరంగ శత్రువని చెప్పలేదా?"

قَالَا رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا ۫ وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ﴿23﴾

23. వారిద్దరూ ఇలా విన్నవించుకున్నారు: "ఓ మా ప్రభూ! మాకు మేము అన్యాయం చేసుకున్నాము. మరియు నీవు మమ్మల్ని కరుణించకపోతే! మమ్మల్ని క్షమించకపోతే! నిశ్చయంగా, మేము నష్టపోయే వారిలోంచి అయిపోతాము." [11]

قَالَ اهْبِطُوْا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ وَلَكُمْ فِي الْاَرْضِ مُسْتَقَرٌّ وَّمَتَاعٌ اِلٰى حِيْنٍ ﴿24﴾

24. (అల్లాహ్) అన్నాడు: "మీరందరు దిగిపొండి! మీరు ఒకరికొకరు శత్రువులు. మరియు మీరందరికీ ఒక నిర్ణీత కాలం వరకు భూమిలో నివాసం మరియు జీవనోపాధి సదుపాయాలు ఉంటాయి."

قَالَ فِيْهَا تَحْيَوْنَ وَفِيْهَا تَمُوْتُوْنَ وَمِنْهَا تُخْرَجُوْنَ ﴿25﴾

25. "మీరు అక్కడే బ్రతకాలి. అక్కడే చావాలి. మరి అక్కడి నుంచే మీరు వెలికి తీయబడతారు," అని (అల్లాహ్) సెలవిచ్చాడు.

يٰبَنِيْٓ اٰدَمَ قَدْ اَنْزَلْنَا عَلَيْكُمْ لِبَاسًا يُّوَارِيْ سَوْاٰتِكُمْ وَرِيْشًا ۭ وَلِبَاسُ التَّقْوٰى ۙ ذٰلِكَ خَيْرٌ ۭ ذٰلِكَ مِنْ اٰيٰتِ اللّٰهِ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ﴿26﴾

26. ఓ ఆదమ్ సంతానమా! వాస్తవానికి మేము మీ కొరకు వస్త్రాలను దించాము, అవి మీ మర్మాంగాలను కప్పుతాయి మరియు మీకు అలంకారమిస్తాయి. మరియు భయ భక్తులతో కూడుకున్న వస్త్రం అన్నిటి కంటే శ్రేష్ఠమైన వస్త్రం. ఇవి అల్లాహ్ సూచనలలో కొన్ని; వారు గుణపాఠం నేర్చుకునేందుకు గాను, (వీటిని వినిపిస్తున్నాము).

يٰبَنِيْٓ اٰدَمَ لَا يَفْتِنَنَّكُمُ الشَّيْطٰنُ كَمَآ اَخْرَجَ اَبَوَيْكُمْ مِّنَ الْجَنَّةِ يَنْزِعُ عَنْهُمَا لِبَاسَهُمَا لِيُرِيَهُمَا سَوْاٰتِهِمَا ۭ اِنَّهٗ يَرٰىكُمْ هُوَ وَقَبِيْلُهٗ مِنْ حَيْثُ لَا تَرَوْنَهُمْ ۭ اِنَّا جَعَلْنَا

27. ఓ ఆదమ్ సంతానమా! షైతాను మీ తల్లి-దండ్రుల నుండి (స్వర్గ) వస్త్రాలను తొలగించి, వారి మర్మాంగాలను వారికి కనిపించేలా చేసి, వారిని స్వర్గం నుండి వెడలగొట్టినట్లు మిమ్మల్ని కూడా ఆపదకు (ఫిత్నాకు) గురి చేయకూడదు. నిశ్చయంగా వాడు మరియు వాని సంతతి వారు మిమ్మల్ని చూస్తున్నారు. కాని, మీరు వారిని

11) చూడండి, 2:37.

الشَّيٰطِيْنَ اَوْلِيَآءَ لِلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ ﴿27﴾

చూడలేరు. నిశ్చయంగా, మేము విశ్వసించని వారికి, షై'తానులను స్నేహితులుగా చేశాము.

وَاِذَا فَعَلُوْا فَاحِشَةً قَالُوْا وَجَدْنَا عَلَيْهَآ اٰبَآءَنَا وَاللّٰهُ اَمَرَنَا بِهَا ؕ قُلْ اِنَّ اللّٰهَ لَا يَاْمُرُ بِالْفَحْشَآءِ ؕ اَتَقُوْلُوْنَ عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿28﴾

28. మరియు వారు (అవిశ్వాసులు), ఏదైనా అశ్లీలమైన పని చేసినపుడు ఇలా అంటారు: "మేము మా తండ్రి-తాతలను ఈ పద్ధతినే అవలంబిస్తూ ఉండగా చూశాము. మరియు అలా చేయమని అల్లాహ్‌యే మమ్మల్ని ఆదేశించాడు." వారితో అను: "నిశ్చయంగా, అల్లాహ్ అశ్లీలమైన పనులు చేయమని ఎన్నడూ ఆదేశించడు. ఏమి? మీకు తెలియని విషయాన్ని అల్లాహ్ కు ఆపాదిస్తారా?"

قُلْ اَمَرَ رَبِّيْ بِالْقِسْطِ ۫ وَاَقِيْمُوْا وُجُوْهَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ؕ كَمَا بَدَاَكُمْ تَعُوْدُوْنَ ﴿29﴾

29. (ఓ ము'హమ్మద్! వారితో) ఇలా అను: "నా ప్రభువు న్యాయాన్ని పాటించమని ఆదేశించాడు. మరియు మీరు ప్రతి మస్జిద్‌లో (నమా'జ్‌లో) మీ ముఖాలను సరిగ్గా (ఆయన వైపునకే) [12] మరల్చుకొని నమా'జ్‌ను పూర్తి శ్రద్ధతో నిర్వహించండి మరియు ధర్మాన్ని / ఆరాధనను (దీన్‌ను) కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకొని, ఆయనను మాత్రమే ప్రార్థించండి." ఆయన మిమ్మల్ని మొదట సృష్టించినట్లు మీరు తిరిగి సృష్టించబడతారు.

فَرِيْقًا هَدٰى وَفَرِيْقًا حَقَّ عَلَيْهِمُ الضَّلٰلَةُ ؕ اِنَّهُمُ اتَّخَذُوا الشَّيٰطِيْنَ اَوْلِيَآءَ مِنْ دُوْنِ اللّٰهِ وَيَحْسَبُوْنَ اَنَّهُمْ مُّهْتَدُوْنَ ﴿30﴾

30. మీలో కొందరికి ఆయన సన్మార్గం చూపించాడు. మరికొందరిపై అపమార్గం రూఢీ అయింది. ఎందుకంటే వాస్తవానికి వారు అల్లాహ్‌ను వదలి షై'తానులను తమ స్నేహితులుగా చేసుకున్నారు మరియు నిశ్చయంగా, తామే సన్మార్గం పై ఉన్నామని భ్రమలో ఉన్నారు. (5/8)

يٰبَنِيْۤ اٰدَمَ خُذُوْا زِيْنَتَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّكُلُوْا وَاشْرَبُوْا وَلَا

31. * ఓ ఆదమ్ సంతానమా మీరు మస్జిద్ కు హాజరయ్యే ప్రతి సమయాన, మీ

12) అంటే మీరు మీ ముఖాలను ఖిబ్లా వైపునకే మరల్చి మీ ఆరాధనను కేవలం అల్లాహ్ (సు.త.) కొరకే ప్రత్యేకించుకోండి.

تُسْرِفُوْا ۚ اِنَّهٗ لَا يُحِبُّ الْمُسْرِفِيْنَ ﴿31﴾

వస్త్రాలంకరణ పట్ల శ్రద్ధ వహించండి. [13] తినండి త్రాగండి, కాని మితిమీరకండి. నిశ్చయంగా, ఆయన (అల్లాహ్) మితిమీరే వారిని ఇష్టపడడు.

قُلْ مَنْ حَرَّمَ زِيْنَةَ اللّٰهِ الَّتِيْٓ اَخْرَجَ لِعِبَادِهٖ وَالطَّيِّبٰتِ مِنَ الرِّزْقِ ۭ قُلْ هِيَ لِلَّذِيْنَ اٰمَنُوْا فِي الْحَيٰوةِ الدُّنْيَا خَالِصَةً يَّوْمَ الْقِيٰمَةِ ۭ كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿32﴾

32. ఇలా అను: "అల్లాహ్ తన దాసుల కొరకు సృష్టించిన వస్త్రాలంకరణను మరియు మంచి జీవనోపాధిని నిషేధించేవాడెవడు?" (ఇంకా) ఇలా అను: "ఇవి ఇహలోక జీవితంలో విశ్వాసుల కొరకే; పునరుత్థాన దినమున ప్రత్యేకంగా వారి కొరకు మాత్రమే గలవు. [14] ఈ విధంగా మేము మా సూచనలను జ్ఞానం గల వారికి స్పష్టంగా వివరిస్తున్నాము."

قُلْ اِنَّمَا حَرَّمَ رَبِّيَ الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ وَالْاِثْمَ وَالْبَغْيَ بِغَيْرِ الْحَقِّ وَاَنْ تُشْرِكُوْا بِاللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ سُلْطٰنًا وَّاَنْ تَقُوْلُوْا عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿33﴾

33. ఇలా అను: "నా ప్రభువు బహిరంగంగా గానీ, లేదా రహస్యంగా గానీ, అశ్లీల (అసహ్యకరమైన) కార్యాలను పాపకార్యాలను చేయటాన్ని మరియు అన్యాయంగా దౌర్జన్యం చేయటాన్ని మరియు ఆయన (అల్లాహ్) అవతరింపజేసిన ప్రమాణం ఏదీ లేనిదే ఇతరులను అల్లాహ్‌కు సాటి (భాగస్వాములుగా) కల్పించటాన్ని మరియు మీకు జ్ఞానం లేనిదే ఏ విషయాన్ని అయినా అల్లాహ్‌పై మోపటాన్ని నిషేధించి ఉన్నాడు."

وَلِكُلِّ اُمَّةٍ اَجَلٌ ۚ فَاِذَا جَاۗءَ اَجَلُهُمْ لَا يَسْتَاْخِرُوْنَ سَاعَةً وَّلَا يَسْتَقْدِمُوْنَ ﴿34﴾

34. మరియు ప్రతి సమాజానికి ఒక గడువు నియమించబడి ఉంది. కావున ఆ గడువు వచ్చినపుడు, వారు ఒక ఘడియ వెనుక గానీ మరియు ముందుగానీ కాలేరు.

يٰبَنِيْٓ اٰدَمَ اِمَّا يَاْتِيَنَّكُمْ رُسُلٌ مِّنْكُمْ يَقُصُّوْنَ عَلَيْكُمْ اٰيٰتِيْ

35. ఓ ఆదమ్ సంతానమా! మీలోనుంచే మీ వద్దకు నా సూచనలను వినిపించే ప్రవక్తలు వచ్చినపుడు, ఎవరైతే దైవభీతి కలిగి ఉండి తమను తాము సరిదిద్దుకుంటారో, అలాంటి

---

13) *సమా'జ్, 'తవాఫ్,* చేసేటప్పుడు బట్టలు ధరించటం విధి. (చూ. స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం.1, 'హదీస్' 368) ఇస్లాంకు ముందు *ముష్రికులు, కో'అబహ్ 'తవాఫ్* బట్టలు ధరించకుండా చేసేవారు. ఇస్లాం దానిని నిషేధించింది. చూ. 'స. బు'ఖారీ, పు. 1, 'హ. 368.

14) చూడండి, 7:50-51.

فَمَنِ اتَّقٰى وَاَصۡلَحَ فَلَا خَوۡفٌ عَلَيۡهِمۡ وَلَا هُمۡ يَحۡزَنُوۡنَ ﴿35﴾

వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా!

وَالَّذِيۡنَ كَذَّبُوۡا بِاٰيٰتِنَا وَاسۡتَكۡبَرُوۡا عَنۡهَاۤ اُولٰٓـئِكَ اَصۡحٰبُ النَّارِ ۚ هُمۡ فِيۡهَا خٰلِدُوۡنَ ﴿36﴾

36. మరియు ఎవరైతే మాసూచన (*ఆయాతు*) లను అసత్యాలని తిరస్కరించి వాటి పట్ల దురహంకారం ప్రదర్శిస్తారో, అలాంటి వారు నరకాగ్ని వాసులవుతారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

فَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا اَوۡ كَذَّبَ بِاٰيٰتِهٖ ؕ اُولٰٓـئِكَ يَنَالُهُمۡ نَصِيۡبُهُمۡ مِّنَ الۡكِتٰبِ ؕ حَتّٰۤى اِذَا جَآءَتۡهُمۡ رُسُلُنَا يَتَوَفَّوۡنَهُمۡ ۙ قَالُوۡۤا اَيۡنَ مَا كُنۡتُمۡ تَدۡعُوۡنَ مِنۡ دُوۡنِ اللّٰهِ ؕ قَالُوۡا ضَلُّوۡا عَنَّا وَشَهِدُوۡا عَلٰۤى اَنۡفُسِهِمۡ اَنَّهُمۡ كَانُوۡا كٰفِرِيۡنَ ﴿37﴾

37. ఇక అల్లాహ్‌పై అసత్యాలు కల్పించే వాని కంటే; లేదా ఆయన సూచనలను (అసత్యాలని) తిరస్కరించే వాని కంటే మించిన దుర్మార్గుడెవడు? విధివ్రాత ప్రకారం వారి భాగం వారికి లభిస్తుంది.[15] తుదకు మేము పంపే దైవదూతలు వారి ప్రాణాలు తీయటానికి వారి వద్దకు వచ్చి: "మీరు అల్లాహ్‌ను వదలి ప్రార్థించే వారు (ఆ దైవాలు) ఇప్పుడు ఎక్కడున్నారు?" అని అడిగినప్పుడు, వారిలా జవాబిస్తారు: "వారు మమ్మల్ని వదిలిపోయారు." వారు సత్య-తిరస్కారులై ఉండేవారని, తమకు వ్యతిరేకంగా తామే సాక్ష్యమిచ్చుకుంటారు.

قَالَ ادۡخُلُوۡا فِىۡۤ اُمَمٍ قَدۡ خَلَتۡ مِنۡ قَبۡلِكُمۡ مِّنَ الۡجِنِّ وَالۡاِنۡسِ فِى النَّارِ ؕ كُلَّمَا دَخَلَتۡ اُمَّةٌ لَّعَنَتۡ اُخۡتَهَا ؕ حَتّٰۤى اِذَا ادَّارَكُوۡا فِيۡهَا جَمِيۡعًا ۙ قَالَتۡ اُخۡرٰىهُمۡ لِاُوۡلٰٮهُمۡ رَبَّنَا هٰۤؤُلَآءِ اَضَلُّوۡنَا فَاٰتِهِمۡ عَذَابًا

38. (అల్లాహ్) అంటాడు: "మీకు పూర్వం గతించిన జిన్నాతుల మరియు మానవుల సమాజాలతో చేరి నరకాగ్నిలోకి ప్రవేశించండి." ప్రతి సమాజం (నరకంలో) ప్రవేశించినపుడు తన పూర్వపు సమాజాన్ని శపిస్తుంది. తుదకు వారంతా అక్కడ చేరిన పిదప; తరువాత వచ్చిన వారు తమకంటే ముందు వచ్చిన వారిని గురించి: "ఓ మా ప్రభూ! వీరే మమ్మల్ని మార్గభ్రష్టులుగా చేసిన వారు, కావున వీరికి రెట్టింపు నరకాగ్నిశిక్ష విధించు!" అని అంటారు.[16]

---

15) దీనిని వివిధ రకాలుగా బోధించారు. ఒక అర్థం - వయస్సు మరియు జీవనోపాధి ఉన్నాయి. దీనికి సంబంధించిన *ఆయత్*‌ను చూడండి, 10:69-70.

16) చూడండి, 33:67-68 మరియు 16:25.

ضِعْفًا مِّنَ النَّارِ ۗ قَالَ لِكُلٍّ ضِعْفٌ وَّلٰكِنْ لَّا تَعْلَمُوْنَ ﴿38﴾

దానికి (అల్లాహ్): "ప్రతివాడికి రెట్టింపు (శిక్ష) విధించబడుతుంది, [17] కాని మీరది తెలుసు కోలేరు!" అని అంటాడు.

وَقَالَتْ اُوْلٰىهُمْ لِاُخْرٰىهُمْ فَمَا كَانَ لَكُمْ عَلَيْنَا مِنْ فَضْلٍ فَذُوْقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْسِبُوْنَ ﴿39﴾

39. మరియు అప్పుడు మొదటి వారు తరువాత వచ్చినవారితో: "మీకు మాపై ఎలాంటి ప్రాధాన్యత లేదు కావున మీరుకూడా మీకర్మలకు బదులుగా శిక్షను చవిచూడండి!" అని అంటారు.

اِنَّ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَاسْتَكْبَرُوْا عَنْهَا لَا تُفَتَّحُ لَهُمْ اَبْوَابُ السَّمَآءِ وَلَا يَدْخُلُوْنَ الْجَنَّةَ حَتّٰى يَلِجَ الْجَمَلُ فِيْ سَمِّ الْخِيَاطِ ۗ وَكَذٰلِكَ نَجْزِى الْمُجْرِمِيْنَ ﴿40﴾

40. నిశ్చయంగా, మా సూచనలను అబద్ధాలని తిరస్కరించి వాటి పట్ల దురహంకారం చూపిన వారి కొరకు, ఆకాశ ద్వారాలు ఏ మాత్రం తెరువబడవు. మరియు ఒంటె సూది బెజ్జంలో నుండి దూరిపోనంత వరకు వారు స్వర్గంలో ప్రవేశించజాలరు. మరియు ఈ విధంగా మేము అపరాధులకు ప్రతిఫలమిస్తాము.

لَهُمْ مِّنْ جَهَنَّمَ مِهَادٌ وَّمِنْ فَوْقِهِمْ غَوَاشٍ ۗ وَكَذٰلِكَ نَجْزِى الظّٰلِمِيْنَ ﴿41﴾

41. నరకమే వారి పాన్పు మరియు వారి పైనుండి దుప్పటి అవుతుంది. మరియు ఈ విధంగా మేము దుర్మార్గులకు ప్రతిఫల మిస్తాము.

وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَا نُكَلِّفُ نَفْسًا اِلَّا وُسْعَهَآ ۚ اُولٰٓئِكَ اَصْحٰبُ الْجَنَّةِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿42﴾

42. మరియు ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో! ఏ వ్యక్తి పై కూడా మేము అతని శక్తికి మించిన భారం వేయము. వారందరు స్వర్గవాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

وَنَزَعْنَا مَا فِيْ صُدُوْرِهِمْ مِّنْ غِلٍّ تَجْرِيْ مِنْ تَحْتِهِمُ الْاَنْهٰرُ ۚ وَقَالُوا الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ هَدٰىنَا لِهٰذَا ۗ وَمَا كُنَّا لِنَهْتَدِيَ لَوْلَآ اَنْ هَدٰىنَا اللّٰهُ

43. మరియు మేము వారి హృదయాల నుండి పరస్పర ద్వేషభావాలను తొలగిస్తాము. వారి క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. మరియు వారు ఇలా అంటారు: "మాకు ఇక్కడికి చేరటానికి సన్మార్గం చూపిన అల్లాహ్‌కే సమస్త స్తోత్రాలు. అల్లాహ్ మాకు ఈ సన్మార్గం చూపకపోతే

17) చూడండి, 34:31-32.

لَقَدْ جَآءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ ؕ وَنُوْدُوْٓا اَنْ تِلْكُمُ الْجَنَّةُ اُوْرِثْتُمُوْهَا بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿43﴾

మేము సన్మార్గం పొంది ఉండేవారము కాదు. మా ప్రభువు పంపిన ప్రవక్తలు వాస్తవంగా సత్యాన్నే తీసుకు వచ్చారు!" అప్పుడు వారికి ఒక వాణి వినబడుతుంది: "మీరు చేస్తూ ఉండిన సత్కార్యాలకు ఫలితంగా మీరు వారసులుగా చేయబడిన స్వర్గం ఇదే!"

وَنَادٰٓى اَصْحٰبُ الْجَنَّةِ اَصْحٰبَ النَّارِ اَنْ قَدْ وَجَدْنَا مَا وَعَدَنَا رَبُّنَا حَقًّا فَهَلْ وَجَدْتُّمْ مَّا وَعَدَ رَبُّكُمْ حَقًّا ؕ قَالُوْا نَعَمْ ۚ فَاَذَّنَ مُؤَذِّنٌۢ بَيْنَهُمْ اَنْ لَّعْنَةُ اللّٰهِ عَلَى الظّٰلِمِيْنَ ﴿44﴾

44. మరియు స్వర్గవాసులు, నరక వాసులను ఉద్దేశించి ఇలా అంటారు: "మా ప్రభువు మాకు చేసిన వాగ్దానాన్ని మేము వాస్తవంగా సత్యమైనదిగా పొందాము. ఏమి? మీరు కూడా మీ ప్రభువు చేసిన వాగ్దానాన్ని సత్యమైనదిగా పొందారా?" వారు జవాబిస్తారు: "అవును!" అప్పుడు ప్రకటించే వాడొకడు వారి మధ్య ఇలా ప్రకటిస్తాడు: "దుర్మార్గులపై అల్లాహ్ శాపం (బహిష్కారం) ఉంది!"

الَّذِيْنَ يَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ وَيَبْغُوْنَهَا عِوَجًا ۚ وَهُمْ بِالْاٰخِرَةِ كٰفِرُوْنَ ﴿45﴾

45. ఎవరైతే (ప్రజలను) అల్లాహ్ మార్గం నుండి నిరోధిస్తారో మరియు అందులో వక్రతను వెతుకుతారో! అలాంటి వారే పరలోక జీవితాన్ని తిరస్కరించిన వారు.

وَبَيْنَهُمَا حِجَابٌ ۚ وَعَلَى الْاَعْرَافِ رِجَالٌ يَّعْرِفُوْنَ كُلًّا ۢ بِسِيْمٰهُمْ ۚ وَنَادَوْا اَصْحٰبَ الْجَنَّةِ اَنْ سَلٰمٌ عَلَيْكُمْ ۟ لَمْ يَدْخُلُوْهَا وَهُمْ يَطْمَعُوْنَ ﴿46﴾

46. మరియు ఆ ఉభయ వర్గాల మధ్య ఒక అడ్డుతెర ఉంటుంది. [18] దాని **ఎత్తైన ప్రదేశాల** మీద కొందరు ప్రజలుంటారు. [19] వారు ప్రతి ఒక్కరినీ వారి గుర్తులను బట్టి తెలుసుకుంటారు. వారు స్వర్గవాసులను పిలిచి: "మీకు శాంతి కలుగు గాక (సలాం)!" అని అంటారు. వారు ఇంకా స్వర్గంలో ప్రవేశించలేదు, కాని దానిని ఆశిస్తున్నారు. (3/4)

وَاِذَا صُرِفَتْ اَبْصَارُهُمْ تِلْقَآءَ اَصْحٰبِ النَّارِ ۙ قَالُوْا رَبَّنَا لَا

47. * మరియు వారి దృష్టి నరకవాసుల వైపునకు మళ్ళించబడినపుడు వారు ఇలా

18) చూడండి, 57:13 మరియు *తఫ్సీర్ అల్ ఖుర్తుబీ.*

19) *అల్-అ'అరాఫు:* ('*అరఫున్*, ఏ.వ.) ఇవి స్వర్గ-నరకాల మధ్య ఉన్న ఉన్న ఎత్తైన ప్రదేశాలు. అక్కడ కొందరు తమ గమ్యస్థానం (స్వర్గం / నరకం) కొరకు వేచి ఉంటారు.

تَجْعَلْنَا مَعَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿47﴾

అంటారు: "ఓ మా ప్రభూ! మమ్మల్ని ఈ దుర్మార్గులలో చేర్చకు!"

وَنَادٰٓى اَصْحٰبُ الْاَعْرَافِ رِجَالًا يَّعْرِفُوْنَهُمْ بِسِيْمٰهُمْ قَالُوْا مَآ اَغْنٰى عَنْكُمْ جَمْعُكُمْ وَمَا كُنْتُمْ تَسْتَكْبِرُوْنَ ﴿48﴾

48. మరియు ఎత్తైన ప్రదేశాలపై ఉన్నవారు వారిని (నరకవాసులను) వారి గుర్తుల ద్వారా గుర్తించి వారితో అంటారు: "మీరు కూడబెట్టిన ఆస్తిపాస్తులు మరియు మీ దురహంకారాలు, మీకు ఏ మాత్రం పనికి రాలేదే?

اَهٰٓؤُلَآءِ الَّذِيْنَ اَقْسَمْتُمْ لَا يَنَالُهُمُ اللّٰهُ بِرَحْمَةٍ ؕ اُدْخُلُوا الْجَنَّةَ لَا خَوْفٌ عَلَيْكُمْ وَلَآ اَنْتُمْ تَحْزَنُوْنَ ﴿49﴾

49. " 'వీరికి, అల్లాహ్ తన కారుణ్యాన్ని ఏ మాత్రం ప్రసాదించడు.' అని మీరు ప్రమాణాలు చేసి చెబుతూ ఉండేవారు, వీరేనా? (చూడండి వారితో ఇలా అనబడింది): 'మీరు స్వర్గంలో ప్రవేశించండి, మీకు ఎలాంటి భయమూ ఉండదు మరియు మీరు దుఃఖపడరు కూడా!' "

وَنَادٰٓى اَصْحٰبُ النَّارِ اَصْحٰبَ الْجَنَّةِ اَنْ اَفِيْضُوْا عَلَيْنَا مِنَ الْمَآءِ اَوْ مِمَّا رَزَقَكُمُ اللّٰهُ ؕ قَالُوْٓا اِنَّ اللّٰهَ حَرَّمَهُمَا عَلَى الْكٰفِرِيْنَ ﴿50﴾

50. మరియు నరకవాసులు స్వర్గ వాసులతో: "కొద్ది నీళ్లో లేక అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారంలో నుండైనా కొంత మా వైపుకు విసరండి." అని అంటారు. (దానికి స్వర్గవాసులు): "నిశ్చయంగా, అల్లాహ్! ఈ రెండింటినీ సత్య-తిరస్కారులకు నిషేధించి వున్నాడు." [20] అని అంటారు.

الَّذِيْنَ اتَّخَذُوْا دِيْنَهُمْ لَهْوًا وَّلَعِبًا وَّغَرَّتْهُمُ الْحَيٰوةُ الدُّنْيَا ۚ فَالْيَوْمَ نَنْسٰىهُمْ كَمَا نَسُوْا لِقَآءَ يَوْمِهِمْ هٰذَا ۙ وَمَا كَانُوْا بِاٰيٰتِنَا يَجْحَدُوْنَ ﴿51﴾

51. వీరే, వారు; ఎవరైతే తమ ధర్మాన్ని ఒక ఆటగా మరియు కాలక్షేపంగా చేసుకున్నారో. మరియు ఇహలోక జీవితం వారిని మోసానికి గురిచేసింది. (అల్లాహ్ ఇలా సెలవిస్తాడు): "వారు ఈ నాటి సమావేశాన్ని మరచి, మా సూచనలను తిరస్కరించినట్లు, ఈ నాడు మేమూ వారిని మరచిపోతాము!"

وَلَقَدْ جِئْنٰهُمْ بِكِتٰبٍ فَصَّلْنٰهُ

52. మరియు వాస్తవానికి మేము వారికి గ్రంథాన్ని ప్రసాదించి, దానిని జ్ఞానపూర్వకంగా

---

20) చూడండి, 7:32.

عَلٰى عِلْمٍ هُدًى وَّرَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿52﴾

స్పష్టంగా వివరించి ఉన్నాము. [21] అది విశ్వసించే వారికి ఒక మార్గదర్శిని, మరియు కారుణ్యం.

هَلْ يَنْظُرُوْنَ اِلَّا تَاْوِيْلَهٗ ؕ يَوْمَ يَاْتِيْ تَاْوِيْلُهٗ يَقُوْلُ الَّذِيْنَ نَسُوْهُ مِنْ قَبْلُ قَدْ جَآءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ ۚ فَهَلْ لَّنَا مِنْ شُفَعَآءَ فَيَشْفَعُوْا لَنَآ اَوْ نُرَدُّ فَنَعْمَلَ غَيْرَ الَّذِيْ كُنَّا نَعْمَلُ ؕ قَدْ خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ﴿53﴾

53. ఏమీ? వారు (అవిశ్వాసులు) దాని తుదిఫలితం సంభవించాలని నిరీక్షిస్తున్నారా? దాని తుదిఫలితం సంభవించే దినమున, దానిని నిర్లక్ష్యం చేసినవారు: "వాస్తవానికి మా ప్రభువు పంపిన ప్రవక్తలు సత్యం తెచ్చారు. అయితే ఏమీ? మా కొరకు సిఫారసు చేయటానికి, సిఫారసుదారులు ఎవరైనా ఉన్నారా? లేదా మేము మళ్ళీ తిరిగి (భూలోకంలోకి) పంపబడితే మేమింతవరకు చేసిన కర్మలకు విరుద్ధంగా చేసేవారం కదా?" అని పలుకుతారు. వాస్తవానికి వారు తమకు తాము నష్టం కలిగించుకున్నారు. మరియు వారు కల్పించు కున్న (దైవాలన్నీ) వారిని త్యజించి ఉంటాయి.

اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۫ يُغْشِي

54. నిశ్చయంగా మీ ప్రభువైన, అల్లాహ్‌యే ఆకాశాలను మరియు భూమిని **ఆరు** దినము (*అయ్యామ్*) లలో సృష్టించాడు.[22] ఆ పిదప తన సింహాసనాన్ని ('*అర్ష్*‌ను) అధిష్ఠించాడు.[23] ఆయన రాత్రిని పగటిపై

21) చూడండి, 17:15.

22) *యౌమున్:* దినం, మనం లెక్కిస్తున్న దినం (ఒక పగలు-రాత్రితో కూడుకున్నది), ఈ భూలోకానికే పరిమితమైనది. ఇది మన భూలోకవాసుల అనుకూలానికి అల్లాహ్ (సు.త.) నిర్ణయించిన దినం. దీని సంబంధం భూమి సంచారంతో ఉంది. అల్లాహుతా'ఆలా ఇక్కడ: *"ఆకాశాలు మరియు భూమిని ఆరుదినాలలో సృష్టించాను."* అని అంటున్నాడు. ఈ *యౌమున్*, అంటే యుగం, దశ లేక కాలం (Aeon, Epoch) కావచ్చు! నిజం అల్లాహ్‌కే తెలుసు.

23) అల్లాహ్ (సు.త.) ఏ విధంగా తన '*అర్ష్*‌ను (సింహాసనాన్ని / విశ్వాధికారి పీఠాన్ని) అధిష్ఠించి ఉన్నాడో మనకు తెలియదు. మనం దానిని మానవ జ్ఞానపరిధి ప్రకారం ఉదాహరణలతో వివరించటం తగినది కాదు. మనము ఇలాంటి విషయాలను ఉన్నవి ఉన్నట్లుగా విశ్వసించటమే నిజమైన విశ్వాసం (ఇబ్నె-కసీ'ర్). ఇది *ముతషాబిహాత్* - అస్పష్టమైన విషయాలలోనిది. ఈ శబ్దం ఖుర్ఆన్‌లో చాలా చోట్లలో వచ్చింది. చూడండి, 7:54, 9:129, 10:3, 11:7, 13:2, 20:5, 25:59, 32:4 మరియు 57:4.

الَّيْلَ النَّهَارَ يَطْلُبُهٗ حَثِيْثًا ۙ وَّالشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُوْمَ مُسَخَّرٰتٍۭ بِاَمْرِهٖ ؕ اَلَا لَهُ الْخَلْقُ وَالْاَمْرُ ؕ تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ﴿54﴾

కప్పివేస్తాడు. అది దానిని వేగంగా వెంబడిస్తూ వస్తుంది. మరియు సూర్య, చంద్ర, నక్షత్రాలను ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉండే విధంగా సృష్టించాడు. వినండి! సర్వ సృష్టి ఆయనదే! మరియు ఆజ్ఞ నడిచేది ఆయనదే. సర్వలోకాలకు ప్రభువైన, అల్లాహ్ అపారమైన శుభాలు కలవాడు. [24]

اُدْعُوْا رَبَّكُمْ تَضَرُّعًا وَّخُفْيَةً ؕ اِنَّهٗ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ ﴿55﴾

55. మీ ప్రభువును వినయంతో మరియు రహస్యంగా (మౌనంగా) ప్రార్థించండి. నిశ్చయంగా, ఆయన హద్దులు మీరే వారిని ఇష్టపడడు.

وَلَا تُفْسِدُوْا فِي الْاَرْضِ بَعْدَ اِصْلَاحِهَا وَادْعُوْهُ خَوْفًا وَّطَمَعًا ؕ اِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيْبٌ مِّنَ الْمُحْسِنِيْنَ ﴿56﴾

56. మరియు భూమిలో సంస్కరణ జరిగిన పిదప దానిలో కల్లోలాన్ని రేకెత్తించకండి మరియు భయంతో మరియు ఆశతో ఆయనను ప్రార్థించండి. నిశ్చయంగా, అల్లాహ్ కారుణ్యం సజ్జనులకు సమీపంలోనే ఉంది. [25]

وَهُوَ الَّذِيْ يُرْسِلُ الرِّيٰحَ بُشْرًاۢ بَيْنَ يَدَيْ رَحْمَتِهٖ ؕ حَتّٰۤى اِذَاۤ اَقَلَّتْ سَحَابًا ثِقَالًا سُقْنٰهُ لِبَلَدٍ مَّيِّتٍ فَاَنْزَلْنَا بِهِ الْمَآءَ فَاَخْرَجْنَا بِهٖ مِنْ كُلِّ الثَّمَرٰتِ ؕ كَذٰلِكَ نُخْرِجُ الْمَوْتٰى لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ﴿57﴾

57. మరియు ఆయనే తన కారుణ్యానికి ముందు గాలులను శుభవార్తగా పంపుతాడు. ఎప్పుడైతే అవి బరువైన మేఘాలను ఎత్తుకొని వస్తాయో మేము వాటిని నిర్జీవమైన నగరాల వైపునకు తీసుకొనిపోయి వాటి నుండి నీటిని కురిపిస్తాము. ఆ నీటి వలన పలు విధాల ఫలాలను ఉత్పత్తి చేస్తాము. ఇదే విధంగా మేము మృతులను కూడా లేపుతాము; తద్వారా మీరు హితబోధ స్వీకరిస్తారని (వీటిని మీకు

---

24) *తబారక్:* Blessed, Exalted, శుభదాయకుడు, శుభప్రదుడు, శుభకరుడు, అనుగ్రహించు, ఆశీర్వదించు, వరాలను, శుభాలను ప్రసాదించు, ఘనత గల, మహిమ గలవాడు.

25) ఈ రెండు *ఆయాతులలో* నాలుగు విషయాలు వివరించబడ్డాయి.

(i) అల్లాహ్ (సు.త.)ను వినయంతో, రహస్యంగా (మౌనంగా) ప్రార్థించాలి.

(ii) ప్రార్థనలో మన కోరికలు హద్దులు మీరి ఉండకూడదు.

(iii) సంస్కరణ తరువాత భూమిలో సంక్షోభాన్ని రేకెత్తించకూడదు.

(iv) హృదయాలలో అల్లాహ్ (సు.త.) శిక్ష, భీతితోపాటూ కారుణ్యంపై ఆశకూడా ఉండాలి.

వివరిస్తున్నాము)![26]

وَالْبَلَدُ الطَّيِّبُ يَخْرُجُ نَبَاتُهٗ بِاِذْنِ رَبِّهٖ ۚ وَالَّذِىْ خَبُثَ لَا يَخْرُجُ اِلَّا نَكِدًا ؕ كَذٰلِكَ نُصَرِّفُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّشْكُرُوْنَ ﴿58﴾

58. మరియు సారవంతమైన నేల తన ప్రభువు ఆదేశంతో పుష్కలంగా పంటనిస్తుంది. మరియు నిస్సారమైన దాని (నేల) నుండి నాసిరకం పంట తప్ప మరేమీ రాదు. ఈ విధంగా మేము కృతజ్ఞతలు చూపే వారికి మా సూచనలను వివరిస్తాము. [27]

لَقَدْ اَرْسَلْنَا نُوْحًا اِلٰى قَوْمِهٖ فَقَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اِنِّىْۤ اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ﴿59﴾

59. వాస్తవంగా, మేము నూ'హ్‌ను అతని జాతి వారివద్దకు పంపాము. [28] అతను వారితో: "నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్య దైవం లేడు. వాస్తవానికి నేను మీపై రాబోయే ఆ గొప్ప దినపు శిక్షను గురించి భయపడుతున్నాను." అని అన్నాడు.

قَالَ الْمَلَاُ مِنْ قَوْمِهٖۤ اِنَّا لَنَرٰىكَ فِىْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿60﴾

60. అతని జాతి నాయకులు అన్నారు: "నిశ్చయంగా, మేము నిన్ను స్పష్టమైన అపమార్గంలో చూస్తున్నాము!"

قَالَ يٰقَوْمِ لَيْسَ بِىْ ضَلٰلَةٌ وَّلٰكِنِّىْ رَسُوْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ﴿61﴾

61. దానికి (నూ'హ్) అన్నాడు: "నా జాతి ప్రజలారా! నేను ఏ మాత్రం దారి తప్పలేదు. మరియు వాస్తవానికి నేను సర్వలోకాల ప్రభువు యొక్క సందేశహరుడను.

---

26) ఏ విధంగానైతే అల్లాహుత'ఆలా వర్షం కురిపించి మృత భూమి నుండి పంట, ఫలాలను ఉత్పత్తి చేస్తాడో! అదేవిధంగా, పునరుత్థాన దినమున మృతులను కూడా సజీవులుగా చేసి లేపుతాడు. అల్లాహుత'ఆలా ప్రతిదీ చేయగల సమర్థుడు.

27) దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: "అల్లాహ్ (సు.త.) నాకు ఇచ్చి పంపిన జ్ఞానం మరియు మార్గదర్శకత్వపు ఉదాహరణ, ధారాళంగా కురిసే వర్షం లాంటిది. దానిని కొన్ని ప్రాంతాలలోని నేల పీల్చుకొని మంచి పంటలు, ఫలాలు పుష్కలంగా ఇస్తుంది. మరికొన్ని గట్టి ప్రాంతాలు నీటిని నిలబెట్టి తరవాత పండే పంటలకు, నీరు పారటానికి ఉపయోగపడతాయి. కాని ఏ రాళ్ల నేల అయితే నీటిని పీల్చుకోలేదో, లేక దానిని ఆపలేదో, అది దానిని ఏవిధంగానూ వినియోగించుకోలేదు. ఈ ఉదాహరణలు ఆ మానవుని వంటివి ఎవడైతే అల్లాహ్ ధర్మాన్ని అర్థం చేసుకుంటాడో మరియు అల్లాహుత'ఆలా నాకు ఇచ్చి పంపిన దానితో మంచి ఫలితం పొందుతాడో! అతడు తాను కూడా జ్ఞానం పొందుతాడు మరియు ఇతరులకు కూడా బోధిస్తాడు. మరొక వ్యక్తి ఉదాహరణ కూడా ఇలా ఉంది: ఎవడైతే తాను స్వయంగా కూడా జ్ఞానం మరియు హితబోధ పొందడు, దేనితోనైతే నేను పంపబడ్డానో. (స'హీ'హ్ బు'ఖారీ, *కితాబ్ అల్-'ఇల్మ్, బాబ్ ఫ'ద్ల్ మిన్ అల్-'ఇల్మ్*).

28) ఈ *సూరహ్‌లోని* 7:59-93 *ఆయాతులలో ప్రవక్తల* గాథలున్నాయి.

أُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّيْ وَاَنْصَحُ لَكُمْ وَاَعْلَمُ مِنَ اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿62﴾

62. "నా ప్రభువు సందేశాలను, నేను మీకు చేరవేస్తున్నాను మరియు మీ కొరకు హితోపదేశం చేస్తున్నాను. ఎందుకంటే! మీకు తెలియని విషయాలు అల్లాహ్ వద్ద నుండి నాకు తెలుసు.

اَوَعَجِبْتُمْ اَنْ جَآءَكُمْ ذِكْرٌ مِّنْ رَّبِّكُمْ عَلٰى رَجُلٍ مِّنْكُمْ لِيُنْذِرَكُمْ وَلِتَتَّقُوْا وَلَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿63﴾

63. "ఏమిటీ? మిమ్మల్ని హెచ్చరించ టానికి - మీరు భయభక్తుల వైఖరిని అవలంబించి, తద్వారా మీరు కరుణించబడే టందుకు, మీ వద్దకు స్వయంగా మీ నుంచే ఒక వ్యక్తి ద్వారా -_మీ ప్రభువు తరఫు నుండి ఉపదేశం అందటం మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేసిందా?"

فَكَذَّبُوْهُ فَاَنْجَيْنٰهُ وَالَّذِيْنَ مَعَهٗ فِي الْفُلْكِ وَاَغْرَقْنَا الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمًا عَمِيْنَ ﴿64﴾

64. అయినా, వారు అతనిని అసత్య వాదుడని తిరస్కరించారు. కావున మేము అతనిని మరియు అతనితో బాటు ఓడలో ఉన్న వారిని కాపాడాము. మరియు మా సూచనలను అసత్యాలని తిరస్కరించిన వారిని ముంచివేశాము. నిశ్చయంగా, వారు గుడ్డి వారిగా ప్రవర్తించిన జనం. (**7/8**)

وَاِلٰى عَادٍ اَخَاهُمْ هُوْدًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اَفَلَا تَتَّقُوْنَ ﴿65﴾

65. * ఇంకా మేము 'ఆద్ (జాతి) వద్దకు వారి సోదరుడైన హూద్‌ను పంపాము.[29] అతను: "ఓ నా జాతి సోదరులారా! మీరు అల్లాహ్‌నే ఆరాధించండి, ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్య దైవం లేడు. ఏమి? మీకు దైవభీతిలేదా?" అనిఅన్నాడు.

قَالَ الْمَلَاُ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَوْمِهٖۤ اِنَّا لَنَرٰىكَ فِيْ سَفَاهَةٍ وَّاِنَّا لَنَظُنُّكَ مِنَ الْكٰذِبِيْنَ ﴿66﴾

66. అతని జాతివారిలో సత్య తిరస్కారు లైన నాయకులు ఇలా అన్నారు: "మేము నిశ్చయంగా నిన్ను బుద్ధిలేమి తనంలో చూస్తున్నాము మరియు నిశ్చయంగా, నిన్ను అసత్యపరుల్లోంచి భావిస్తున్నాము!"

---

29) ఈ జాతివారు యమన్ ప్రాంతంలో ఇసుక పర్వతాలలో ఉండేవారు. ఈ ప్రాంతపు పేరు *అహ్'ఖాఫ్* అని పేర్కొనబడింది. ఈ ఎడారి *'ఉమాన్* మరియు *హ'దరమౌత్* మధ్య ఉంది. హూద్ ('అ.స.) బహుశా మొదటి 'అరబ్బు ప్రవక్త. ఇంకా చూడండి, 89:8.

قَالَ يٰقَوْمِ لَيْسَ بِيْ سَفَاهَةٌ وَّلٰكِنِّيْ رَسُوْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ﴿67﴾

67. (హూద్) అన్నాడు: "నా జాతివారలారా! నాలో ఏమాత్రం తెలివి తక్కువ తనం లేదు. మరియు నిశ్చయంగా, నేను సర్వ లోకాల ప్రభువు యొక్క సందేశహరుడను!

اُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّيْ وَاَنَا لَكُمْ نَاصِحٌ اَمِيْنٌ ﴿68﴾

68. "నేను మీకు నా ప్రభువు సందేశాలను అందజేస్తున్నాను. మరియు నిశ్చయంగా, నేను మీకు నమ్మదగిన శ్రేయోభిలాషిని.

اَوَعَجِبْتُمْ اَنْ جَآءَكُمْ ذِكْرٌ مِّنْ رَّبِّكُمْ عَلٰى رَجُلٍ مِّنْكُمْ لِيُنْذِرَكُمْ ؕ وَاذْكُرُوْٓا اِذْ جَعَلَكُمْ خُلَفَآءَ مِنْۢ بَعْدِ قَوْمِ نُوْحٍ وَّزَادَكُمْ فِي الْخَلْقِ بَصْۜطَةً ۚ فَاذْكُرُوْٓا اٰلَآءَ اللّٰهِ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿69﴾

69. "లేదా! మిమ్మల్ని హెచ్చరించటానికి – మీ ప్రభువు తరఫు నుండి హితోపదేశం – మీలోని ఒక వ్యక్తి ద్వారా వచ్చిందని మీరు ఆశ్చర్యపడుతున్నారా? నూ'హ్ జాతి పిదప మిమ్మల్ని వారసులుగా చేసి, మీకు అపార బలాధిక్యతను ఇచ్చిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోండి. [30] ఈ విధంగా అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకుంటే మీరు సాఫల్యం పొందగలరని ఆశించ వచ్చు!"

قَالُوْٓا اَجِئْتَنَا لِنَعْبُدَ اللّٰهَ وَحْدَهٗ وَنَذَرَ مَا كَانَ يَعْبُدُ اٰبَآؤُنَا ۚ فَاْتِنَا بِمَا تَعِدُنَآ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ﴿70﴾

70. వారన్నారు: "మేము అల్లాహ్ ఒక్కణ్ణి మాత్రమే ఆరాధించి, మా తండ్రి-తాతలు ఆరాధించే వాటిని వదలిపెట్టమని (చెప్పటానికి) నీవు మా వద్దకు వచ్చావా? ఒకవేళ నీవు సత్యవంతుడవే అయితే నీవు మమ్మల్ని బెదిరిస్తున్న దానిని (శిక్షను) తీసుకొనిరా!" [31]

قَالَ قَدْ وَقَعَ عَلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ رِجْسٌ وَّغَضَبٌ ؕ اَتُجَادِلُوْنَنِيْ فِيْٓ اَسْمَآءٍ سَمَّيْتُمُوْهَآ اَنْتُمْ وَاٰبَآؤُكُمْ مَّا نَزَّلَ اللّٰهُ بِهَا مِنْ سُلْطٰنٍ ؕ فَانْتَظِرُوْٓا اِنِّيْ مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِيْنَ ﴿71﴾

71. (హూద్) అన్నాడు: "వాస్తవానికి మీపై మీ ప్రభువు యొక్క ఆగ్రహం మరియు శిక్ష విరుచుకుపడింది. మీరు మరియు మీ తండ్రి-తాతలు పెట్టుకున్న (కల్పిత) పేర్ల విషయంలో – అల్లాహ్ ఏ ప్రమాణం అవతరించకపోయినా – నాతో వాదులాడుతున్నారా? సరే, అయితే మీరు నిరీక్షించండి, మీతో పాటు నేనూ నిరీక్షిస్తాను!"

---

30) చూడండి 89:8 మరియు 41:15.

31) చూడండి 8:32. ఇది ముష్రిక్ ఖురైషులు ము'హమ్మద్ ('స'అ.స.) యొక్క ఇస్లాం ఆహ్వానానికి ఇచ్చిన జవాబు.

فَاَنْجَيْنٰهُ وَالَّذِيْنَ مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَقَطَعْنَا دَابِرَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَمَا كَانُوْا مُؤْمِنِيْنَ ﴿72﴾

72. అయితే మేము అతనిని (హూద్‌ను) మరియు అతని తోటి వారిని మా అనుగ్రహంతో రక్షించాము. మరియు మా సూచనలను అసత్యాలని తిరస్కరించిన వారి వేర్లను త్రెంచివేశాము. [32] వారు ఎట్టి పరిస్థితిలోనూ విశ్వసించేవారు కారు.

وَاِلٰى ثَمُوْدَ اَخَاهُمْ صٰلِحًا ۘ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ قَدْ جَآءَتْكُمْ بَيِّنَةٌ مِّنْ رَّبِّكُمْ ؕ هٰذِهٖ نَاقَةُ اللّٰهِ لَكُمْ اٰيَةً فَذَرُوْهَا تَاْكُلْ فِيْٓ اَرْضِ اللّٰهِ وَلَا تَمَسُّوْهَا بِسُوْٓءٍ فَيَاْخُذَكُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿73﴾

73. ఇంకా *స'మూద్* జాతివారి వద్దకు వారి సోదరుడైన, 'సాలి'హ్‌ను పంపాము. [33] అతను వారితో ఇలా అన్నాడు: "నా జాతి సోదరులారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్య దైవం లేడు. వాస్తవానికి, మీ వద్దకు మీ ప్రభువు తరఫునుండి ఒక స్పష్టమైన సూచన వచ్చింది. ఇది అల్లాహ్ మీకు ఒక అద్భుత సూచనగా పంపిన ఆడ-ఒంటె కావున దీనిని అల్లాహ్ భూమిపై మేయటానికి వదలిపెట్టండి. మరియు హాని కలిగించే ఉద్దేశంతో దీనిని ముట్టుకోకండి. అలా చేస్తే మిమ్మల్ని బాధాకరమైన శిక్ష పట్టు కుంటుంది.[34]

وَاذْكُرُوْٓا اِذْ جَعَلَكُمْ خُلَفَآءَ مِنْۢ بَعْدِ عَادٍ وَّبَوَّاَكُمْ فِي الْاَرْضِ تَتَّخِذُوْنَ مِنْ سُهُوْلِهَا قُصُوْرًا وَّتَنْحِتُوْنَ الْجِبَالَ بُيُوْتًا

74. "మరియు ఆయన, *'ఆద్* జాతివారి పిదప మిమ్మల్ని వారసులుగా చేసి మిమ్మల్ని భూమిపై స్థిరపరచిన విషయం జ్ఞాపకం చేసుకోండి. మీరు దాని మైదానాలలో కోటలను నిర్మించుకున్నారు. మరియు కొండలను తొలచి గృహాలు

---

32) వారిపై 8 రోజులు, 7 రాత్రులు భయంకరమైన తుఫాను గాలి విరుచుకుపడింది. వారు కోసిన ఖర్జూర చెట్లవలె పడిపోయారు. చూడండి, 69:6-8, 11:53-56, 46:24-25.

33) **నబాతియన్** - తెగకుచెందిన *స'మూద్* జాతివారు, *'ఆద్* జాతికి చెందినవారు. కావున వారు రెండవ *'ఆద్*జాతివారిగా పిలువబడ్డారు. వారు *'హిజా'జ్* ఉత్తరభాగంలో ఉండేవారు. ఆ ప్రాంతం **వాది అల్-ఖురా** అనబడుతోంది. వారు ఆ *'హిజ్ర్* ప్రాంతంలో గుట్టలను తొలిచి గృహాలను నిర్మించారు. వాటి పేరు **మదాయన్ 'సాలి'హ్**. ఈ రోజు కూడా అవి ఈ పేరుతోనే పిలువ బడతాయి. *మదాయన్ 'సాలి'హ్* మదీనహ్ మునవ్వరహ్ **మరియు** తబూక్‌ల మధ్య ఉన్నాయి. ఇప్పటికికూడా అక్కడ *స'మూద్* జాతివారు కొండలను తొలిచి నిర్మించినకట్టడాలు ఉన్నాయి.

34) చూడండి, 54:27.

فَاذْكُرُوْٓا اٰلَآءَ اللّٰهِ وَلَا تَعْثَوْا فِي الْاَرْضِ مُفْسِدِيْنَ ﴿74﴾

నిర్మించుకున్నారు. కావున అల్లాహ్ అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకోండి. మరియు భూమిపై అన ర్థాన్ని, కల్లోలాన్ని రేకెత్తించకండి!"

قَالَ الْمَلَاُ الَّذِيْنَ اسْتَكْبَرُوْا مِنْ قَوْمِهٖ لِلَّذِيْنَ اسْتُضْعِفُوْا لِمَنْ اٰمَنَ مِنْهُمْ اَتَعْلَمُوْنَ اَنَّ صٰلِحًا مُّرْسَلٌ مِّنْ رَّبِّهٖ ۭ قَالُوْٓا اِنَّا بِمَآ اُرْسِلَ بِهٖ مُؤْمِنُوْنَ ﴿75﴾

75. ('సాలి'హ్) జాతివారిలోని అహంకారు లైన నాయకులు విశ్వసించిన బలహీన వర్గం వారితో అన్నారు: "సాలిహ్ తన ప్రభువు పంపిన ప్రవక్త అని మీకు నిశ్చయంగా తెలుసా?" దానికి వారు: "మేము నిశ్చయంగా అతని ద్వారా పంపబడిన సందేశాన్ని విశ్వసిస్తున్నాము." అని జవాబిచ్చారు.

قَالَ الَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا بِالَّذِيْٓ اٰمَنْتُمْ بِهٖ كٰفِرُوْنَ ﴿76﴾

76. ఆ అహంకారులన్నారు: "మీరు విశ్వసించిన దానిని మేము నిశ్చయంగా, తిరస్కరిస్తున్నాము!"

فَعَقَرُوا النَّاقَةَ وَعَتَوْا عَنْ اَمْرِ رَبِّهِمْ وَقَالُوْا يٰصٰلِحُ ائْتِنَا بِمَا تَعِدُنَآ اِنْ كُنْتَ مِنَ الْمُرْسَلِيْنَ ﴿77﴾

77. ఆ తరువాత వారు ఆ ఆడ ఒంటె వెనుక కాలి మోకాలి పెద్దనరం కోసి (చంపి), తమ ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించి, అతనితో అన్నారు: "ఓ 'సాలి'హ్! నీవు నిజంగానే సందేశహరుడవైతే నీవు మమ్మల్ని బెదిరించే, ఆ శిక్షను తీసుకురా!"

فَاَخَذَتْهُمُ الرَّجْفَةُ فَاَصْبَحُوْا فِيْ دَارِهِمْ جٰثِمِيْنَ ﴿78﴾

78. అప్పుడు వారిని భూకంపం పట్టు కున్నది.[35] వారు తమ ఇండ్లలోనే బోర్లా (శవాలుగా మారి) పడిపోయారు.

فَتَوَلّٰى عَنْهُمْ وَقَالَ يٰقَوْمِ لَقَدْ اَبْلَغْتُكُمْ رِسَالَةَ رَبِّيْ وَنَصَحْتُ لَكُمْ وَلٰكِنْ لَّا تُحِبُّوْنَ النّٰصِحِيْنَ ﴿79﴾

79. పిదప అతను ('సాలి'హ్) వారి నుండి తిరిగిపోతూ అన్నాడు: "ఓ నా జాతి ప్రజలారా! వాస్తవంగా, నేను నా ప్రభువు సందేశాన్ని మీకు అందజేసాను. మరియు మీకు మంచి సలహాలను ఇచ్చాను, కానీ మీరు మంచి సలహాలు ఇచ్చే వారంటే ఇష్టపడలేదు!"

---

35) ఇక్కడ *రజ్ఫతున్* - భూకంపం, అని ఉంది. మరొకచోట 54:31లో, *'సైహతున్* - భయంకర అరుపు (ధ్వని), అని వ్రాయబడి ఉంది. బహుశా ఈ రెండు ఒకేసారి వచ్చి ఉంటాయి.

وَلُوْطًا اِذْ قَالَ لِقَوْمِهٖۤ اَتَاْتُوْنَ الْفَاحِشَةَ مَا سَبَقَكُمْ بِهَا مِنْ اَحَدٍ مِّنَ الْعٰلَمِيْنَ ﴿80﴾

80. మరియు లూ'త్! [36] తన జాతి వారితో: "ఏమి? మీరు ఇంతకు పూర్వం ప్రపంచంలో ఎవ్వరూ చేయని అశ్లీల చేష్టలకు పాల్పడుతారా?" అని అడిగిన విషయం జ్ఞప్తికి తెచ్చుకోండి.

اِنَّكُمْ لَتَاْتُوْنَ الرِّجَالَ شَهْوَةً مِّنْ دُوْنِ النِّسَآءِ ؕ بَلْ اَنْتُمْ قَوْمٌ مُّسْرِفُوْنَ ﴿81﴾

81. "వాస్తవానికి, మీరు స్త్రీలను వదలి కామంతో పురుషుల వద్దకు పోతున్నారు. వాస్తవంగా, మీరు మితిమీరి ప్రవర్తిస్తున్నారు.

وَمَا كَانَ جَوَابَ قَوْمِهٖۤ اِلَّاۤ اَنْ قَالُوْۤا اَخْرِجُوْهُمْ مِّنْ قَرْيَتِكُمْ ۚ اِنَّهُمْ اُنَاسٌ يَّتَطَهَّرُوْنَ ﴿82﴾

82. కాని అతని జాతి వారి జవాబు కేవలం ఇలాగే ఉండెను: [37] "వీరిని మీ నగరం నుండి వెళ్లగొట్టండి. వాస్తవానికి వీరు తమను తాము మహా పవిత్రులని అనుకుంటున్నారు!"

فَاَنْجَيْنٰهُ وَاَهْلَهٗۤ اِلَّا امْرَاَتَهٗ ۖۗ كَانَتْ مِنَ الْغٰبِرِيْنَ ﴿83﴾

83. ఆ పిదప మేము అతనినీ మరియు అతని ఇంటివారినీ – అతని భార్యను తప్ప – రక్షించాము. ఆమె వెనుక ఉండిపోయిన వారిలో చేరిపోయింది. [38]

وَاَمْطَرْنَا عَلَيْهِمْ مَّطَرًا ؕ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُجْرِمِيْنَ ﴿84﴾

84. మరియు మేము వారిపై (రాళ్ళ) వర్షాన్ని కురిపించాము.[39] చూడండి! అపరాధుల పరిణామం ఏమయిందో!

وَاِلٰى مَدْيَنَ اَخَاهُمْ شُعَيْبًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ

85. మరియు మేము మద్‌యన్ జాతి వారి వద్దకు వారి సహోదరుడు షు'ఐబ్‌ను

---

36) లూ'త్ ('అ.స.) ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క సోదరుని కుమారులు. అతని ('అ.స.) వృత్తాంతం, 11:69-83 లలో వివరంగా ఉంది. అతను ('అ.స.) ఇబ్రాహీమ్ (అ.స.)ను విశ్వసించారు. అతను ('అ.స.) నివసించిన నగరం, 'సోడోమ్', జోర్డన్ మరియు బైతుల్ మఖ్దిస్ మధ్య మృత-సముద్ర ప్రాంతంలో ఉంది. అతని జాతివారు చరిత్రలో మొదటిసారి పురుషులు-పురుషులతో లైంగిక-క్రియ (Sodomy) చేయసాగారు. స్త్రీలను వదలి, పురుషులు-పురుషులతో తమ కామ ఇచ్ఛను పూర్తి చేసుకునేవారు. ఇది మహాపాపం. కాని ఈ రోజు కొన్ని దేశాలలో ఇది నేరమూ కాదు, పాపమూ కాదు. ఇది వారి దగ్గర చట్టం రీత్యా ఆమోదించబడింది. *షరీయత్*లోదీని శిక్ష వ్యభిచారానికి ఇవ్వవలసిన శిక్షయే!

37) చూడండి, 27:56.

38) చూడండి, 11:81 మరియు 66:10.

39) చూడండి, 11:82.

اِلٰهٍ غَيْرُهٗ ؕ قَدْ جَآءَتْكُمْ بَيِّنَةٌ مِّنْ رَّبِّكُمْ فَاَوْفُوا الْكَيْلَ وَالْمِيْزَانَ وَلَا تَبْخَسُوا النَّاسَ اَشْيَآءَهُمْ وَلَا تُفْسِدُوْا فِى الْاَرْضِ بَعْدَ اِصْلَاحِهَا ؕ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۚ﴿85﴾

(పంపాము).[40] అతను వారితో అన్నాడు: "నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి, మీకు ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు. వాస్తవంగా మీ వద్దకు, మీ ప్రభువు దగ్గర నుండి స్పష్టమైన (మార్గదర్శకత్వం) వచ్చియున్నది. కొలిచేటప్పుడు మరియు తూచేటప్పుడు పూర్తిగా చేయండి. ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. భూమిపై సంస్కరణ జరిగిన తరువాత కల్లోలాన్ని రేకెత్తించకండి. మీరు విశ్వాసులు అయితే, ఇదే మీకు మేలైనది.

وَلَا تَقْعُدُوْا بِكُلِّ صِرَاطٍ تُوْعِدُوْنَ وَتَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ مَنْ اٰمَنَ بِهٖ وَتَبْغُوْنَهَا عِوَجًا ۚ وَاذْكُرُوْٓا اِذْ كُنْتُمْ قَلِيْلًا فَكَثَّرَكُمْ ۪ وَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِيْنَ ﴿86﴾

86. "మరియు ఆయనను విశ్వసించిన వారిని, అల్లాహ్ మార్గం నుండి నిరోధించటానికి వారిని బెదిరిస్తూ, అది వక్రమైనదని చూపగోరి ప్రతి మార్గంలో కూర్చోకండి. మీరు అల్ప సంఖ్యలో ఉన్నప్పుడు ఆయన మీ సంఖ్యను అధికం చేసిన విషయాన్ని జ్ఞాపకం చేసుకోండి. మరియు కల్లోలం రేకెత్తించిన వారి గతి ఏమయిందో చూడండి.

وَاِنْ كَانَ طَآئِفَةٌ مِّنْكُمْ اٰمَنُوْا بِالَّذِىْٓ اُرْسِلْتُ بِهٖ وَطَآئِفَةٌ لَّمْ يُؤْمِنُوْا فَاصْبِرُوْا حَتّٰى يَحْكُمَ اللّٰهُ بَيْنَنَا ۚ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ﴿87﴾

87. "మరియు నా ద్వారా పంపబడిన దానిని (సందేశాన్ని) మీలో ఒక వర్గం వారు విశ్వసించి మరొక వర్గం వారు విశ్వసించక పోతే! అల్లాహ్ మన మధ్య తీర్పు చేసేవరకూ సహనం వహించండి. మరియు ఆయనే అత్యుత్తమంగా తీర్పునిచ్చేవాడు!"[41]

---

40) **మద్‌యన్:** ఒక తెగ మరియు నగరపు పేరు. వారి వద్దకు షు'ఐబ్ ('అ.స.) ప్రవక్తగా పంపబడ్డారు. దీని మరొక పేరు **అయ్‌కహ్**. అది ఇప్పటి 'అఖబా అగాధం (Gulf of Aqaba) నుండి పడమటి వైపుకు సినాయి ద్వీపకల్పం (Sinai Peninsula) మరియు మో'ఆబ్ (Moab) పర్వతాల వరకు మరియు మృత సముద్రపు (Dead See) తూర్పు దిక్కున ఉంది. అక్కడ నివసించే వారు **అమోరైట్** (Amorite) తెగకు చెందిన 'అరబ్బులు. షు'ఐబ్ ('అ.స.) మరొక పేరు ఎత్రో (Jethro), ఇతనే మూసా ('అ.స.) యొక్క భార్య-తండ్రి అని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇంకా చూడండి, 26:176.

41) చూడండి, 9:52. స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం 9, 'హదీస్' నం. 252, 266, 267, పుస్తకం 2, 'హదీస్' నం.539.